# విశాల భారతి
తెలుగు దినపత్రిక

12-07-2026

www.vishalabharati.com
epaper.vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్ సంపుటి:4 సంచిక: 188




## టీఆర్ఎస్‌పై బీఆర్ఎస్ సైలెన్స్

- ఆరోపణలపై స్పందించని కేటీఆర్, హరీశ్
- సొంత పార్టీ ఇమేజ్ దెబ్బతీస్తున్న వ్యాఖ్యలు
- అధినేత స్పందించకపోవడంపై చర్చ
- స్పందన లేక కార్యకర్తల్లో గందరగోళం
- వెలుగులోకి వస్తున్న పార్టీ విభేదాలు

కేటీఆర్, హరీశ్‌లపై కవిత అవినీతి విమర్శలు

02



పట్టిస్తే రూ. 2 లక్షల
## రివార్డ్

- షాబాద్ దైవాలగూడలో రాజ్ కుమార్ అనే వ్యక్తి ఆరుగురిని చంపేశాడు
- నిందితుడి ఆచూకీ తెలిపిన వారికి రూ. 2 లక్షల రివార్డు
- ముమ్మర గాలింపు, 15 బృందాలతో పోలీసుల వేట

03



పడవ బోల్తా.. 18 మంది
## భారతీయుల మృతి

- మొబైల్ కంపెనీ వ్యాపార భాగస్వాముల బృందం
- ఫు-క్వాక్ వద్ద బోటు బోల్తా పడి 18 మంది భారతీయుల మృతి
- సముద్రంలో తీవ్ర అలల ఉధృతి
- భారత ఎంబసీ ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు

03

# నిలవని వాన.. నిద్రలేని అన్నదాత

### తెలంగాణ, ఏపీల్లో వానలు తగ్గాయి
- మహారాష్ట్ర, గుజరాత్‌లలో భారీ వర్షపాతం నమోదైంది
- రాబోయే వారం దేశవ్యాప్తంగా వర్షాలు తగ్గుముఖం
- తెలంగాణలో ఎండలు, ఉక్కపోత పెరగనున్నాయి
- సరైన వానలు లేక రైతులు ఆందోళనలో ఉన్నారు
- ఈశాన్య, హిమాలయ రాష్ట్రాల్లో భారీ వర్ష సూచన

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** దేశవ్యాప్తంగా వాతావరణ పరిస్థితులు విచిత్రమైన రీతిలో మారుతున్నాయి. ఉత్తరాది రాష్ట్రాలు భారీ వర్షాలతో తడిసిముద్దవుతుంటే, దక్షిణాది ప్రాంతాలు మాత్రం వానల కోసం వేయికళ్లతో ఎదురుచూస్తున్నాయి. ఈ నెల 1 నుంచి 8వ తేదీ వరకు దేశవ్యాప్తంగా దాదాపు 9.23 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. సాధారణంగా 6.51 సెంటీమీటర్ల వర్షపాతం రావాల్సి ఉండగా, 42 శాతం అదనపు వర్షం కురిసింది. అయితే ఈ లెక్కలు దేశంలోని అన్ని ప్రాంతాలకు సమానంగా వర్తించవు. కొన్ని రాష్ట్రాల్లో మేఘాలు కుండపోతగా వర్షిస్తుంటే, మరికొన్ని ప్రాంతాల్లో తీవ్రమైన వర్షపాతం లోటు నెలకొంది. దక్షిణాది రాష్ట్రాలైన తెలంగాణ,

మిగతా 2లో..





## రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నాయా?

- ఒకే నిందితుడు 6 ప్రాణాలను బలిగొనడం దారుణం
- నిందితుడిని అడ్డుకోవడంలో పోలీసుల వ్యవస్థ విఫలమైంది
- పరారీలో ఉన్న నిందితుడిని వెంటనే పట్టుకోవాలని డిమాండ్
- హోం మంత్రిగా సీఎం రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలి
- నిందితుడి కోసం ఏడు బృందాలతో గాలింపు ముమ్మరం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** హైదరాబాద్ శివార్లలో చోటుచేసుకున్న ఘోర ఉదంతం రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. షాబాద్ మండల పరిధిలో జరిగిన ఈ ఘటనలో మొత్తం ఆరుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత దారుణం. నిందితుడు రాజ్ కుమార్ కత్తితో విచక్షణారహితంగా దాడి చేయడంతో పసి పిల్లలతో సహా కుటుంబ సభ్యులందరూ రక్తపు మడుగులో విగతజీవులయ్యారు. ఒకే రోజు ఆరు ప్రాణాలు గాలిలో కలిసిపోవడం ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ తీవ్ర ఉదంతంపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత ఘాటుగా స్పందించారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆమె తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో అసలు పోలీసు వ్యవస్థ ఉందా అన్న అనుమానం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితుడి క్రూరత్వం చూస్తుంటే వ్యవస్థ ఎంత బలహీనంగా మారిందో అర్థమవుతోంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులదేనని ఆమె స్పష్టం చేశారు.

మిగతా 2లో..

## కిలాడీల కమిటీలో ఈటల

- విపక్షాలది తప్పులను కప్పిపుచ్చే నాటకం
- పంపింగ్‌కు తగిన నీటిమట్టం లేదు
- గేట్లు మూస్తే బ్యారేజీలు కూలిపోతాయి
- గత ప్రభుత్వ తప్పిదాలే కారణం
- ప్రాజెక్టుల్లో నీటి నిల్వ ప్రమాదకరం
- అనుమతులు తెస్తే వెంటనే పంపులు ఆన్ చేస్తాం



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** కాళేశ్వరం ప్రాజెక్టు నీటి ఎత్తిపోత అంశంపై ప్రతిపక్షాల విమర్శలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘాటైన సమాధానమిచ్చారు. మహారాష్ట్ర వర్షాలతో గోదావరిలో ప్రవాహం పెరుగుతుండగా, తక్షణమే నీటిని లిఫ్ట్ చేయాలన్న బీఆర్ఎస్, బీజేపీ నేతల డిమాండ్లపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం నిపుణుల కమిటీ సూచనలను పాటిస్తూ బాధ్యతాయుతంగా పనిచేస్తుంటే, ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని విమర్శించారు. కేసీఆర్ చైర్మన్‌గా, హరీష్ రావు, కేటీఆర్, ఈటల రాజేందర్ సభ్యులుగా ఏర్పడిన కిలాడీల కమిటీపై ఆయన నిప్పులు చెరిగారు. ఈ బృందం చేసిన అప్పులు, తప్పులు బయటపడాలంటే వారిని చర్లపల్లి జైలుకు పంపడమే మార్గమని వ్యాఖ్యానించారు. క్షేత్రస్థాయి వాస్తవాలు తెలియకుండా రాజకీయ లబ్ధి కోసం అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని, బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న ఈ నేతల తీరుపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఎం స్పష్టం చేశారు. నీటి ఎత్తిపోతకు సంబంధించి రేవంత్ రెడ్డి సాంకేతిక అంశాలను విపులంగా వివరించారు. నదిలో నీటి ప్రవాహం ఉండటం వేరు, పంపింగ్‌కు అవసరమైన కనిష్ట నీటిమట్టం ఉండటం వేరు అని ఆయన స్పష్టం చేశారు. కన్నెపల్లి పంప్ హౌజ్ ద్వారా నీటిని లిఫ్ట్ చేయాలంటే కనీసం 93.50 మీటర్ల పంపింగ్ లెవల్ అవసరం కాగా, ప్రస్తుతం అక్కడ కేవలం 89.90 మీటర్ల నీటిమట్టం మాత్రమే ఉందని డేటాతో వివరించారు. బ్యారేజీల గేట్లు మూస్తే అవి కొట్టుకుపోయే ప్రమాదం ఉందని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ హెచ్చరించింది. గేట్లు తెరిచి ఉంచినప్పుడు పంపింగ్ చేసినా నీరంతా మళ్లీ కిందకే చేరుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రాజెక్టు డిజైనింగ్ లోపాలు, పంపింగ్ సాంకేతికతపై కనీస అవగాహన లేకుండా నీళ్లు ఎత్తిపోయండి అని అరుస్తున్న వారు కిలాడీల కమిటీ కాక మరేమిటని ఆయన నిలదీశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టు ప్లానింగ్, డిజైనింగ్‌లో చేసిన చారిత్రక తప్పిదాల వల్లే కాళేశ్వరం నేడు ఈ దుస్థితికి చేరిందని రేవంత్ రెడ్డి సాంకేతిక ఆధారాలతో నిరూపించారు. కేంద్ర ప్రభుత్వ డ్యామ్ సేఫ్టీ యాక్ట్2021 చట్టప్రకారమే నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ

మిగతా 2లో..




## నల్లగొండలో 'నామినేటెడ్' జోష్!

- సహకార సంఘాలు నేతల పునరావాస కేంద్రాలు
- ఎన్నికల కంటే నేతల సిఫార్సులకే ప్రాధాన్యత
- రుణ, విత్తన పంపిణీ తగ్గి, కేవలం ధాన్యం కొనుగోలు
- రైతు సమస్యలపై అవగాహన లేని నాయకత్వం
- సకాలంలో రుణాలు అందక ప్రైవేట్ అప్పుల భారం
- పారదర్శకత కోసం ప్రత్యక్ష ఎన్నికల నిర్వహణ

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణలో వ్యవసాయ రంగానికి వెన్నెముకగా నిలిచే ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు ప్రస్తుతం రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారుతున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 107 సొసైటీల పాలకవర్గాల నియామకాల్లో అధికార పార్టీ నేతల జోక్యం పెరిగింది. నల్లగొండలో 42, సూర్యాపేటలో 44, యాదాద్రిలో 21 సంఘాలు ఉన్నాయి. స్థానిక ఎమ్మెల్యేల సిఫార్సులతోనే చైర్మన్లు,

మిగతా 2లో..

## నువ్ మళ్లీ గెలవడం కలే..!



- దమ్ముంటే అసెంబ్లీని రద్దు చేసి ఎన్నికలకు వెళ్లాలి
- బీఆర్ఎస్ గెలుపు సర్వేలపై రేవంత్ దేవునిపై ప్రమాణం చేయాలి
- గోదావరి నీటిని ఎత్తిపోయకుండా రైతులను కరువులోకి నెడుతున్నారు
- మేడిగడ్డ నెపంతో పక్క రాష్ట్రం కోసం నీటిని వదిలేస్తున్నారు
- 200 టీఎంసీల నీటిని తోడే అవకాశం ఉన్నా పట్టించుకోవడం లేదు
- కేసుల భయంతో బీజేపీ కాళ్లు పట్టుకునే రేవంత్‌కు నైతికత లేదు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. రేవంత్ రెడ్డి పాలన పూర్తిగా వైఫల్యమని, ఆయనకు దమ్ముంటే అసెంబ్లీని రద్దు చేసి వెంటనే ఎన్నికలకు వెళ్లాలని సవాల్ విసిరారు. సొంత సర్వేలోనే తమ పార్టీకి 78 సీట్లు వస్తాయని తేలిందని, ఈ సర్వే జరగలేదని రేవంత్ దేవునిపై ప్రమాణం చేయగలరా అని ప్రశ్నించారు. రైతులను కాపాడటంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొన్నా, కాంగ్రెస్ సర్కారు రైతుల ప్రయోజనాలను విస్మరించి రాజకీయ కక్షలతో ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ సాధించుకుంటే, నేడు రేవంత్ పాలనలో రాష్ట్రం

మిగతా 3లో..

## సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలి

- ఆరుగురి మరణాలకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం
- బాధితులను పరామర్శించకపోవడం దారుణం
- నేరాల అదుపులో యంత్రాంగం విఫలం
- బీఆర్ఎస్ నేతల అరెస్టులు అన్యాయం



03



## గుడి ప్రక్కన దువిత వైన్ షాప్‌ను తీసివేయాలి

- గుడిని ఆనుకొని ఉన్న వైన్ షాప్ వలన భక్తులకు ఆటంకం
- ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న భయంతో పాలకేంద్రం ప్రజలు
- అధికారులు తక్షణమే దువిత వైన్ షాపును తీసివేయాలని స్థానికుల డిమాండ్
- గొడవలకు కొట్లాటలకు నెలవుగా మారిన దువిత వైన్ షాప్ ఏరియా

06

# టీఆర్ఎస్‌పై బీఆర్ఎస్ సైలెన్స్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

బీఆర్ఎస్ అగ్రనేతలు కేటీఆర్, హరీశ్‌రావులపై సొంత పార్టీకే చెందిన కల్వకుంట్ల కవిత చేస్తున్న సంచలన ఆరోపణలు తెలంగాణ రాజకీయాల్లో పెద్ద దుమారం రేపుతున్నాయి. పార్టీ పగ్గాలను ఆశిస్తున్న కవిత, తన అన్న కేటీఆర్, మామ హరీశ్‌రావుల తీరును తీవ్రంగా తప్పుబడుతున్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతికి వీరిద్దరే ప్రధాన బాధ్యులని ఆమె బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టులో వేల కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని, ఆ అవినీతి మచ్చను కేసీఆర్‌కు అంటించారని ఆరోపించారు. స్వయంగా పార్టీ అధినేత కుమార్తె నుంచే ఇటువంటి తీవ్ర వ్యాఖ్యలు రావడం బీఆర్ఎస్ వర్గాల్లో తీవ్ర కలకలాన్ని సృష్టిస్తోంది. ఈ ఆరోపణలను పార్టీ కేడర్ ఆందోళనగా చూస్తుండగా, ప్రత్యర్థి పార్టీలకు ఇవి ఆయుధాలుగా మారుతున్నాయి. ఈ పరిణామాలు పార్టీ అంతర్గత సంక్షోభాన్ని మరింత బహిర్గతం చేస్తున్నట్లు స్పష్టమవుతోంది. కవిత ఆరోపణల పట్ల కేటీఆర్, హరీశ్‌రావు అనుసరిస్తున్న మౌనం గులాబీ శ్రేణుల్లో అనేక అనుమానాలకు తావిస్తోంది. కవిత జన్వాడ ఫామ్‌హౌస్ వ్యవహారాన్ని ప్రస్తావిస్తూ కేటీఆర్‌పై క్విడ్ ప్రో కో ఆరోపణలు చేశారు. హుస్సేన్‌సాగర్ సమీపంలో బహుళ అంతస్తుల భవన నిర్మాణానికి అనుమతులు ఇచ్చి, ప్రతిఫలంగా ఆ ఫామ్‌హౌస్‌ను వ్యాపారవేత్త నుంచి పొందారని ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీశ్‌రావును టార్గెట్ చేస్తూ కాళేశ్వరం ప్రాజెక్టులో ఆయన అక్రమాలకు పాల్పడ్డారని, సీబీఐ విచారణకు ఆయనే కారణమని తీవ్ర విమర్శలు గుప్పించారు. బహిరంగ వేదికల మీద సొంత అన్నపై, బంధువుపై ఇంతలా విరుచుకుపడుతున్నా, ఈ ఇద్దరు నేతలు ఎందుకు స్పందించడం లేదనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ఈ మౌనం వెనుక వ్యూహాత్మక



ఎత్తుగడ ఉందా లేదా భయం ఉందా అని కార్యకర్తలు లోతుగా చర్చించుకుంటున్నారు. ప్రభుత్వంలోని కాంగ్రెస్ నాయకులపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్, హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ఎదురుదాడి చేస్తున్నారు. కానీ కవిత వ్యాఖ్యల విషయంలో మాత్రం అంటీముట్టనట్లు వ్యవహరించడం చర్చనీయాంశమైంది. పార్టీ ఇమేజ్‌ను దెబ్బతీసేలా, పదేళ్ల పరిపాలనను ప్రశ్నిస్తున్నా వారి నుంచి ఎలాంటి కౌంటర్లు రాకపోవడం కేడర్‌ను అయోమయానికి గురిచేస్తోంది. కవిత చేస్తున్న వ్యాఖ్యలు పార్టీ పునాదులను కదిలిస్తున్నాయని, ప్రారంభంలోనే ఆమెను నియంత్రించకపోవడం వల్లనే పరిస్థితి ఈ స్థాయికి చేరిందని నాయకులు భావిస్తున్నారు. పార్టీలో అవినీతి దున్నపోతులు ఉన్నారంటూ కవిత వాడిన పదజాలం నేరుగా వీరిద్దరినీ ఉద్దేశించినదేనని స్పష్టమవుతోంది. పదేళ్ల కాలంలో ఆంధ్రా పెట్టుబడిదారుల నుంచి రూ. 1,400 కోట్ల ఫండ్ పార్టీకి అందిందని ఆమె చెప్పిన లెక్కలు పార్టీ ఆర్థిక వ్యవహారాల పారదర్శకతను ప్రశ్నార్థకం చేస్తున్నాయి.

నేరుగా కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుల పేర్లను ప్రస్తావిస్తూ కవిత చేస్తున్న వ్యాఖ్యలు రాజకీయంగా పెను సంచలనం సృష్టిస్తున్నాయి. ఈ ఆరోపణల వల్ల పార్టీకి భారీగా నష్టం జరుగుతోందని, జిల్లా స్థాయి నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యర్థి పార్టీలు ఇంతకాలం చేసిన ఆరోపణలకు ఇప్పుడు కవిత వ్యాఖ్యలు బలాన్ని చేకూరుస్తున్నాయి. పార్టీలో అంతర్గత విభేదాలు తారాస్థాయికి చేరాయని చెప్పడానికి ఇదొక నిదర్శనంగా మారుతోంది. ఆంధ్రా కాంట్రాక్టర్లను పెంచి పోషించారని ఆమె చేసిన విమర్శలు పార్టీలోని అసహనాన్ని పెంచుతున్నాయి. నాయకత్వ మార్పు కోసం కవిత చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగానే ఈ ఆరోపణలు చేస్తున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఆరోపణలకు సమాధానం ఇవ్వకపోతే పార్టీ శ్రేణుల్లో నాయకత్వంపై నమ్మకం సన్నగిల్లే ప్రమాదం ఉందని సీనియర్ నేతలు ఆందోళన చెందుతున్నారు. ఈ పరిస్థితిని కేసీఆర్ ఎందుకు గమనించడం లేదో ఎవరికీ అర్థం కావడం లేదు. కేసీఆర్ సైలెంట్‌గా ఉండటం, కేటీఆర్, హరీశ్‌రావు స్పందించకపోవడంతో బీఆర్ఎస్ అధిష్టానంపైనే అనేక సందేహాలు మొదలయ్యాయి. కవిత వ్యాఖ్యలు కేవలం వ్యక్తిగత విమర్శలని భావిస్తున్నారా లేక పార్టీని ప్రక్షాళన చేయడమే లక్ష్యమా అనే అంశంపై స్పష్టత లేదు. కవిత ఆరోపణలు ఎదుర్కొంటున్న కేటీఆర్, హరీశ్‌రావు ఒకవైపు ప్రజా సమస్యలపై ప్రభుత్వంపై పోరాడుతున్నా, సొంత పార్టీ నుంచే వస్తున్న విమర్శలను ఎలా ఎదుర్కోవాలో తెలియక ఇబ్బందిపడుతున్నారు. పార్టీ ప్రతిష్టను కాపాడుకోవడానికి తక్షణమే అంతర్గత భేదాభిప్రాయాలను తొలగించుకోవాల్సిన అవసరం ఉందని శ్రేణులు కోరుతున్నాయి. కౌంటర్లు ఇవ్వకపోవడం వల్ల ఆ ఆరోపణలు నిజమేననే సంకేతాలు ప్రజల్లోకి వెళ్లే అవకాశం ఉందని నేతలు హెచ్చరిస్తున్నారు. బీఆర్ఎస్ భవిష్యత్తు కోసం అధిష్టానం కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని, లేని పక్షంలో మరిన్ని చిక్కులు తప్పవని విశ్లేషణలు వెలువడుతున్నాయి. వచ్చే రోజుల్లో ఈ ఆరోపణల పర్వం ఎటు దారితీస్తుందనేది ఆసక్తికరంగా మారింది. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఈ అంతర్గత పోరును ఆందోళనతో గమనిస్తున్నారు. ఆరోపణలను ఎదుర్కొంటున్న వారు మౌనం వీడితేనే పార్టీలో నెలకొన్న అనిశ్చితి తొలగిపోతుంది. కేవలం విపక్షాలపైనే కాదు, స్వపక్షంలో ఉన్న అసమ్మతిని కూడా అధిష్టానం దృష్టిలో ఉంచుకోవాలి. కవిత లేవనెత్తిన అవినీతి, ఫండ్స్, ఆర్థిక వ్యవహారాల గురించి స్పష్టమైన వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉంది. లేనిచో, ఈ ఆరోపణలే బీఆర్ఎస్ పతనానికి పునాదులు వేస్తాయని రాజకీయ పండితులు హెచ్చరిస్తున్నారు. ఏది ఏమైనా, కేటీఆర్, హరీశ్‌రావుపై కవిత చేస్తున్న విమర్శలు పార్టీని తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టాయి. ఈ మొత్తం వ్యవహారం బీఆర్ఎస్ కార్యకర్తల్లో తీవ్ర నిరాశను మిగిల్చింది. పార్టీని తిరిగి గాడిలో పెట్టాలంటే తక్షణమే సమగ్ర చర్యలు చేపట్టాల్సిన బాధ్యత కేసీఆర్‌పైనే ఉంది.

## కిలాడీల కమిటీలో ఈటల

**మొదటి పేజీ తరువాయి**

క్షేత్రస్థాయి పరిశీలన జరిపిందని ఆయన గుర్తు చేశారు. నివేదికలోని 346, 352, 356 పేజీలను ప్రస్తావిస్తూ కీలక విషయాలను వెల్లడించారు. మేడిగడ్డ 7వ బ్లాక్‌తో పాటు అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు తీవ్రంగా దెబ్బతిన్నాయని నిపుణులు తేల్చిచెప్పారని స్పష్టం చేశారు. అక్కడ నీటి నిల్వ కానీ, మళ్లింపు కానీ అస్సలు సురక్షితం కాదని, ఆ నిర్మాణాలు కూలిపోయే అవకాశం ఉందని నివేదిక పేర్కొన్నట్లు వివరించారు. గత పాలకులు నిర్మించిన అస్తవ్యస్తమైన ప్రాజెక్టు వల్ల నేడు రాష్ట్రానికి భారీ నష్టం వాటిల్లిందని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈటల రాజేందర్ నేతృత్వంలోని కిలాడీల కమిటీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓపెన్ ఛాలెంజ్ విసిరారు. మీ కమిటీని తీసుకుని ఢిల్లీలోని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ కార్యాలయానికి వెళ్లండి అని సూచించారు. అక్కడి అధికారులను ఒప్పించి, బ్యారేజీల్లో నీటి నిల్వకు పర్మిషన్ తీసుకుని రండి అని ఆయన సవాలు చేశారు. తాము వెంటనే పంపులు ఆన్ చేయడానికి సిద్ధంగా ఉన్నామని, దమ్ముంటే ఆ అనుమతులు తెచ్చి చూపాలని నిలదీశారు. అబద్ధపు ప్రచారాలు చేయడం మానేసి, ప్రాజెక్టు భద్రతపై నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదికలను చదవాలని సూచించారు. బ్యారేజీల బలం గురించి తెలియకుండా, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడేలా నీటిని నిల్వ చేయమని అడగడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. శాస్త్రీయ దృక్పథం లేకుండా కేవలం రాజకీయ ఆరోపణలు చేయడం సరికాదని ఆయన హితవు పలికారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్వహణలో ప్రస్తుత ప్రభుత్వం అత్యంత జాగ్రత్తగా వ్యవహరిస్తోందని రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. బ్యారేజీల పునరుద్ధరణ కోసం నిపుణులతో సంప్రదింపులు జరుపుతున్నామని, భవిష్యత్తులో ప్రజలకు ఇబ్బంది కలగకుండా శాశ్వత పరిష్కారాలు చూపుతామని హామీ ఇచ్చారు.



గత పాలకుల స్వార్థం వల్ల రూ. లక్ష కోట్ల ప్రజాధనం వృథా అయ్యిందని, ఇప్పుడు ఆ లోపాలను సరిదిద్దేందుకు సమయం పడుతుందని వివరించారు. బ్యారేజీల డ్యామేజీలు కేవలం సామాన్యమైనవి కావని, అవి ప్రాజెక్టు పునాదులనే కదిలించేంత తీవ్రమైనవని ఆయన హెచ్చరించారు. ఇంజనీరింగ్ నిపుణుల అంచనాల మేరకు, ప్రాజెక్టు భద్రతను ధృవీకరించిన తర్వాతే తదుపరి చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. విపక్షాలు వాస్తవాలను గుర్తించి, ప్రాజెక్టు పునర్నిర్మాణానికి సహకరించాలని కోరారు. తప్పుడు ఆరోపణలు చేయడం కంటే క్షేత్రస్థాయి వాస్తవాలను అర్థం చేసుకుంటే బాగుంటుందని సలహా ఇచ్చారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో తమ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సాగునీటి విషయంలో రైతాంగం ఆందోళన చెందవద్దని, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటిని అందించేందుకు కసరత్తు చేస్తున్నామని వివరించారు. కిలాడీల కమిటీ చేసే కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని, వారి మాటలను నమ్మే పరిస్థితిలో ఎవరూ లేరని వ్యాఖ్యానించారు.

## నల్లగొండలో 'నామినేటెడ్' జోష్

**మొదటి పేజీ తరువాయి**

డైరెక్టర్ల ఎంపిక జరుగుతోంది. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ పద్ధతిని అమలు చేయడంపై తీవ్ర వ్యతిరేకత వస్తోంది. రాజకీయ నేతలు తమ అనుచరులకు పదవులను కట్టబెట్టడం ద్వారా క్షేత్రస్థాయిలో అన్నదాతల అవసరాలను విస్మరిస్తున్నారు. అర్హత గల రైతుల కంటే పార్టీ కార్యకర్తలకు ప్రాధాన్యత లభించడం వల్ల సహకార వ్యవస్థ నీరుగారుతోంది. రైతులు తమ ప్రతినిధులను నేరుగా ఎన్నుకునే అవకాశాన్ని కోల్పోతుండటంతో ఆందోళన పెరుగుతోంది. గతంలో పీఏసీఎస్ సంఘాలకు ఎన్నికలు జరిగేవి. సభ్యులైన రైతులు తమ ఓటు హక్కుతో డైరెక్టర్లను ఎన్నుకునే వారు. ఆ తర్వాత వారిలో ఒకరిని చైర్మన్‌గా నిర్ణయించే పద్ధతి ఉండేది. ప్రస్తుత నామినేటెడ్ నియామకాలతో ఈ ప్రజాస్వామ్య ప్రక్రియ పూర్తిగా అదృశ్యమైంది. సొసైటీలో సభ్యత్వం ఉంటే చాలు అనే నిబంధనను ఎమ్మెల్యేలు ఆసరాగా చేసుకుంటున్నారు. దీనివల్ల రైతులకు, సాగు కష్టాలకు సంబంధం లేని వ్యక్తులు పదవుల్లోకి చేరుతున్నారు. వాస్తవానికి రైతుల సమస్యల పట్ల అవగాహన ఉండి, వ్యవసాయ రంగంలో అనుభవం గల వారు పాలకవర్గంలో ఉండాలి. నామినేషన్ల ప్రక్రియతో ఈ ప్రాధాన్యత కనుమరుగవుతోంది. అధికార పార్టీ నేతలు తమ సొంత ప్రయోజనాల కోసం సంఘాలను వాడుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సహకార స్ఫూర్తిని దెబ్బతీసే ఈ విధానం వల్ల సామాన్య రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతోంది. ఉమ్మడి జిల్లాలో మొత్తం 107 సంఘాల పరిస్థితి దయనీయంగా ఉంది. యాదాద్రి జిల్లాలో ఇప్పటికే 10 పీఏసీఎస్ సంఘాలకు పాలకమండళ్ల నియామకం పూర్తయింది. మిగిలిన చోట్ల ప్రక్రియ దాదాపు ముగిసినా అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. గత ప్రభుత్వాల హయాంలో ఇవి రైతులకు అవసరమైన రుణాలు, సబ్సిడీ యంత్రాలు, విత్తనాలు అందజేయడంలో కీలకంగా వ్యవహరించేవి. అయితే గడిచిన కొన్ని ఏళ్లలో ఈ సంఘాలు పూర్తిగా నిర్వీ




ర్యమయ్యాయి. ప్రస్తుతం ఇవి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణకు మాత్రమే పరిమితమయ్యాయి. డిజిటల్ యాప్‌లు, ప్రైవేట్ ఫర్టిలైజర్ షాపుల ప్రభావంతో వీటి ప్రాధాన్యం క్రమంగా తగ్గుతోంది. రైతులకు అందాల్సిన పంట రుణాలు కూడా నామమాత్రంగానే అందుతున్నాయి. సంఘాల ఆదాయ వనరులు పడిపోవడంతో అవి ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయాయి. వ్యవస్థలోని ఈ లోపాలు అన్నదాతలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్న తరుణంలో పీఏసీఎస్ సంఘాలు మార్గదర్శిగా ఉండాలి. సంప్రదాయ పంటల సాగుకు స్వస్తి పలికి, లాభసాటి వినూత్న పంటల వైపు రైతులను ప్రోత్సహించాల్సిన బాధ్యత వీటిపై ఉంది. సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు చేరవేయడంలో ఇవి కీలక పాత్ర పోషించాల్సి ఉంది. కానీ పాలక ప్రభుత్వాలు వీటిని బలోపేతం చేయకుండా రాజకీయ కేంద్రాలుగా మార్చేశాయి. పార్టీ నేతల సర్దుబాటు కోసం మాత్రమే వీటిని వాడుకోవడం సహకార వ్యవస్థకు శాపంగా మారుతోంది. రైతుల కోసం పనిచేయాల్సిన యంత్రాంగం కేవలం రాజకీయ లబ్ధి కోసమే పనిచేస్తోంది. దీని వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతోంది. రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చే వ్యవస్థలు నిర్వీర్యం కావడం అత్యంత దురదృష్టకరమని మేధావులు పేర్కొంటున్నారు. వ్యవస్థాగత సంస్కరణలు లేకపోవడం వల్ల సహకార సంఘాలు తన ఉనికిని కోల్పోతున్నాయి. రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండా శ్రీశైలం పీఏసీఎస్ సంఘాల నియామకాలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పాలకమండలి ఎంపిక పరోక్ష పద్ధతిలో కాకుండా ప్రత్యక్ష ఎన్నికల ద్వారా జరగాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. రైతులు తమ ప్రతినిధులను నేరుగా ఎన్నుకునే అవకాశం కల్పించాలని కోరుతున్నారు. ఎమ్మెల్యేల నామినేటెడ్ పద్ధతిని వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన పట్టుబడుతున్నారు. రాజకీయ జోక్యాన్ని తగ్గించి, రైతుల సంక్షేమానికి కట్టుబడిన వ్యక్తులను నియమించాలని సూచిస్తున్నారు. సంఘాల్లో రాజకీయ నేతల ఆధిపత్యం పెరగడం వల్లనే వ్యవస్థలు బలహీనపడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతు సమస్యల పట్ల అవగాహన లేని వారికి చైర్మన్లు, డైరెక్టర్లుగా అవకాశాలు ఇవ్వడం వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదు. నామినేటెడ్ ప్రక్రియకు స్వస్తి పలికి, ప్రజాస్వామ్యయుత పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని రైతు సంఘాలు స్పష్టం చేస్తున్నాయి. రాష్ట్రంలోని వ్యవసాయ సహకార వ్యవస్థను బలోపేతం చేయడానికి పారదర్శకమైన నియామకాలు అత్యవసరం. కేవలం రాజకీయ పునరావాసం కోసం పదవులను పంచిపెట్టే సంస్కృతికి స్వస్తి పలకాలి. గ్రామ స్థాయి నుంచి సహకార సంఘాలను పునరుద్ధరించడం ద్వారానే రైతాంగానికి మేలు జరుగుతుంది. ఎన్నికల పద్ధతిలో నాయకత్వాన్ని ఎన్నుకోవడం ద్వారా క్షేత్రస్థాయిలో బాధ్యత పెరుగుతుంది. ఎమ్మెల్యేల సిఫార్సులతో కాకుండా రైతుల అభిప్రాయాలకు అనుగుణంగా పాలకవర్గాలను ఏర్పాటు చేయాలి. అప్పుడే సంఘాలు మళ్ళీ క్రియాశీలకంగా మారి రైతులకు సేవలు అందిస్తాయి. నియామకాల్లో రాజకీయాలకు అతీతంగా అర్హతకు ప్రాధాన్యత ఇవ్వాలి. సహకార సంఘాలను లాభదాయకమైన కేంద్రాలుగా మార్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. రైతాంగం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించడానికి సమర్థవంతమైన వ్యవస్థలను నిర్మించాలి.

## నిలవని వాన.. నిద్రలేని అన్నదాత

**మొదటి పేజీ తరువాయి**

ఆంధ్రప్రదేశ్, తమిళనాడు తీవ్ర వర్షాభావ పరిస్థితులతో అల్లాడుతున్నాయి. రుతుపవనాల గమనం, వాతావరణంలో సంభవిస్తున్న మార్పులు ఈ అసమానతలకు ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో పరిస్థితులు చాలా భిన్నంగా ఉన్నాయి. రైతులు ఆశించిన స్థాయిలో వర్షాలు కురవక పంటల సాగు పనులకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. తెలంగాణ రాష్ట్రంలో జులై మొదటి వారంలో వర్షపాతం పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఈ వారం రోజుల్లో 27 శాతం లోటు వర్షపాతం నమోదైంది. సాధారణంగా 4.75 సెంటీమీటర్ల వర్షపాతం పడాల్సిన చోట కేవలం 3.45 సెంటీమీటర్ల వర్షపాతం మాత్రమే రికార్డయ్యింది. ఆంధ్రప్రదేశ్ పరిస్థితి ఇంకా దారుణంగా ఉంది, అక్కడ 45 శాతం లోటు వర్షపాతం నమోదైంది. సాధారణ వర్షపాతం 2.93 సెంటీమీటర్లు కాగా, కేవలం 1.61 సెంటీమీటర్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. పుదుచ్చేరిలో 66 శాతం, అస్సాంలో 59 శాతం, లడఖ్‌లో 57 శాతం, తమిళనాడులో 56 శాతం లోటు నమోదైంది. పశ్చిమ బెంగాల్‌లో కూడా 26 శాతం లోటు ఉంది. దక్షిణాది రాష్ట్రాల్లో కర్నాటక మాత్రమే సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదు చేసుకుంది. మిగిలిన రాష్ట్రాలు వర్షం కోసం ఆకాశం వైపు చూస్తున్నాయి. భూగర్భ జలాలు పడిపోతున్న తరుణంలో ఈ లోటు వర్షపాతం రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. దేశంలో ఐదు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఒడిశా 192 శాతం, మహారాష్ట్ర 147 శాతం, గుజరాత్ 133 శాతం, చత్తీస్‌గఢ్ 102 శాతం, మధ్యప్రదేశ్ 89 శాతం అధిక వర్షపాతాన్ని నమోదు చేశాయి. ఈ ప్రాంతాల్లో నదులు పొంగిపొర్లుతున్నాయి. మరోవైపు కర్నాటక, జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, త్రిపురలలో సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురిశాయి. కేరళ, పంజాబ్, చండీగఢ్, ఉత్తరాఖండ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్, సిక్కిం, మిజోరం, నాగాలాండ్‌లో సాధారణ వర్షపాతం నమోదైంది. కానీ బీహార్, మేఘాలయా, మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్‌లో తీవ్రమైన లోటు వర్షపాతం ఏర్పడింది. ఈ అస్థిర వాతావరణం వ్యవసాయ రంగాన్ని దెబ్బతీస్తోంది. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో రకమైన పరిస్థితులు ఉండటంతో



పంటల దిగుబడిపై ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారీ వర్షాలు పడే చోట వరదల ముప్పు, తక్కువ వర్షాలు పడే చోట కరువు భయం వెంటాడుతోంది. రానున్న రోజుల్లో వాతావరణంలో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఉత్తరాదిలో గత వారం కురిసిన భారీ వర్షాలకు తాత్కాలికంగా విరామం లభించనుంది. రుతుపవన ద్రోణి తన దిశను మార్చుకుని హిమాలయాల వైపు పయనిస్తోంది. దీనివల్ల హిమాలయ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. మిగిలిన రాష్ట్రాల్లో పొడి వాతావరణం ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. తెలంగాణ, ఢిల్లీ, హర్యానా, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్‌లో వానలు తగ్గుముఖం పడతాయని తెలుస్తోంది. ఈ ప్రాంతాల్లో ఎండలు పెరిగి, విపరీతమైన ఉక్కపోత తప్పదు. అదే సమయంలో ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, బిహార్, పశ్చిమ బెంగాల్, సిక్కిం, ఈశాన్య రాష్ట్రాల్లో మాత్రం భారీ వర్షాలు కొనసాగుతాయని వాతావరణ శాఖ పేర్కొంది. వాతావరణ శాఖ సూచనలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వానలు పడే అవకాశం లేని చోట ఉక్కపోతతో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది. తెలంగాణలో రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. నైరుతి రుతుపవనాలు ప్రవేశించి నెలన్నర దాటినా ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదు. ఎల్ నినో ప్రభావంతో వానలు రాక పంటలు ఎండిపోయే ప్రమాదం నెలకొంది. కొన్ని జిల్లాల్లో అడపాదడపా మోస్తరు వర్షాలు పడినా, పంటలకు తగినంత తేమ అందడం లేదు. కనీసం రెండు మూడు రోజులు ముసురు కూడా కురవలేదు. జూన్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా ఏకంగా 26 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైంది. జులై మొదటి వారంలో కూడా చినుకు పడకపోవడంతో రైతులు కంగారుపడుతున్నారు. ఇప్పటికే దుక్కులు దున్ని, ఖరీఫ్ విత్తనాలు వేసిన అన్నదాతలు వానల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. సాగునీటి కోసం ప్రాజెక్టుల వైపు చూస్తున్నా, అక్కడ కూడా నీటి నిల్వలు పెరగడం లేదు. ప్రభుత్వం ఇచ్చే సూచనల కోసం రైతులు వేచి చూస్తున్నారు. ప్రభుత్వం ఈ పరిస్థితిని అంచనా వేసి రైతులకు భరోసా కల్పించాలి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులు ఆకాశం వైపు ఆశగా చూస్తూ వాన దేవుడి కోసం మొక్కుతున్నారు. విత్తనాలు వేసిన తర్వాత వానలు రాకపోవడంతో పెట్టుబడులు వృథా అవుతాయని భయపడుతున్నారు. ఇప్పటికే సాగు చేసిన పంటలు వాడిపోతున్నాయి. అధికారులు కూడా క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షిస్తున్నారు. వర్షాభావ పరిస్థితులతో పంటల సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గే ప్రమాదం ఉందని వ్యవసాయ అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంట నష్టం వాటిల్లకుండా ప్రత్యామ్నాయ పంటల గురించి రైతులకు సూచనలు ఇస్తున్నారు. ప్రభుత్వ సాయం కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. వాతావరణం ఎప్పుడు మారుతుందో తెలియని పరిస్థితుల్లో, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. సాగులో కొత్త పద్ధతులు పాటిస్తూ, తక్కువ నీటితో పండే పంటల వైపు మొగ్గు చూపడం మంచిది. ప్రస్తుత కష్టకాలంలో రైతులు అధైర్యపడకుండా, వాతావరణ సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నాయా?

**మొదటి పేజీ తరువాయి**

ఈ దారుణానికి సంబంధించిన నేపథ్యం అత్యంత భయంకరంగా ఉంది. నిందితుడు రాజ్ కుమార్ గతంలోనే పోక్సో కేసులో అరెస్ట్ అయి బెయిల్‌పై బయటకు వచ్చాడు. పద్ధతి మార్చుకోవాల్సిన ఆ కామాంధుడు మరింతగా తెగబడ్డాడు. తనపై కేసు పెట్టిన బాలికపై అత్యాచారం చేసి ప్రాణాలు తీశాడు. ఆ బాలికకు అండగా నిలిచిన తల్లిని, నాన్నమ్మను కూడా అత్యంత కిరాతకంగా హతమార్చాడు. ఆ తర్వాత తన భార్య, ఇద్దరు పిల్లలను కూడా చంపేసి తన క్రూరత్వాన్ని చాటుకున్నాడు. ఇన్ని హత్యలు చేస్తున్నా పోలీసులు, నిఘా వ్యవస్థ నిందితుడిని ఆపలేకపోవడం దారుణం. బెయిల్‌పై వచ్చిన నిందితులపై నిరంతరం నిఘా ఉంచాల్సిన పోలీసులు కనీస జాగ్రత్తలు తీసుకోవడంలో విఫలమయ్యారు. ఇలాంటి నేరస్తులు స్వేచ్ఛగా తిరుగుతుంటే సామాన్యులకు భద్రత ఎక్కడ ఉంటుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వ్యవస్థ నిర్లక్ష్యం వల్లే ఈ అరాచకం జరిగిందని స్పష్టమవుతోంది. నిందితుడు రాజ్ కుమార్ తన తల్లిదండ్రులకు ఫోన్ చేసి ఆరుగురిని చంపేశానని స్వయంగా చెప్పాడు. తాను కూడా ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించి ఫోన్ స్విచ్ ఆఫ్ చేశాడు. నిందితుడు ప్రస్తుతం పరారీలో ఉన్నాడని పోలీసులు చెబుతున్నా అది



సమర్థనీయం కాదు. ఇంతటి క్రూర నేర ప్రవృత్తి ఉన్న వ్యక్తిని వెంటనే పట్టుకోవాలి. ఏడు ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయని చెబితే సరిపోదు, నిందితుడిని నిమిషాల వ్యవధిలో అరెస్ట్ చేయాలి. చట్టం తన పని తాను చేయాలని, నిందితుడికి కఠినమైన శిక్ష పడాలని డిమాండ్ చేస్తున్నారు. గతంలో పోక్సో కేసు నమోదు చేసినా నిందితుడు భయపడకుండా దారుణాలకు ఒడిగట్టడం చట్టంలోని లోపాలను వెల్లడిస్తోంది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కఠినమైన చట్టాలను అమలు చేయాలి. నేరస్తులకు భయం కలిగించేలా శిక్షలు ఉండాలని సామాన్యులు ఆకాంక్షిస్తున్నారు. ఈ మారణకాండకు హోం మంత్రిగా బాధ్యత వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలి. ఆరుగురి ప్రాణాలు గాలిలో కలిసిపోతుంటే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పాలకుల అసమర్థతను చూపిస్తోంది. హోం మంత్రి పదవికి తక్షణమే రాజీనామా చేయాలని కవిత డిమాండ్ చేశారు. పోలీసులు ఏడు బృందాలుగా విడిపోయి గాలిస్తున్నా, నిందితుడు ఎక్కడ ఉన్నాడో కనుగొనలేకపోవడం వైఫల్యానికి నిదర్శనం. ఆరుగురు వ్యక్తుల హత్య జరిగిన ప్రదేశంలో భయాందోళనలు నెలకొన్నాయి. మృతుల కుటుంబీకులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. వారిని పరామర్శించడమే కాకుండా, బాధితులకు తక్షణమే పరిహారం అందించాలి. నేరస్తులను కఠినంగా శిక్షించే వరకు తాము పోరాటం చేస్తామని తెలంగాణ రక్షణ సేన ప్రకటించింది. ప్రభుత్వ తీరు మారకపోతే మరిన్ని దారుణాలు జరిగే ప్రమాదం ఉందని సామాజిక వేత్తలు హెచ్చరిస్తున్నారు. అభద్రతా భావంతో జనం బిక్కుబిక్కుమంటున్నారు. నిందితుడిని పట్టుకునేందుకు రంగంలోకి దిగిన ఏడు బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. షాబాద్ మండల కేంద్రంలో జరిగిన ఈ ఘటన చుట్టుపక్కల గ్రామాల ప్రజలను భయాందోళనలకు గురిచేస్తోంది. ఇరుగుపొరుగు వారు కూడా అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. నిందితుడు ఆత్మహత్య చేసుకుంటానని చెప్పినా, అతడు తప్పించుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు. అందుకే సరిహద్దు ప్రాంతాల్లోనూ నిఘాను పటిష్టం చేశారు. సీసీ కెమెరాల డేటాను పరిశీలిస్తున్నారు. నిందితుడి కాల్ డేటా రికార్డులను సేకరించి ఎవరితో సంప్రదింపులు జరిపాడో ఆరా తీస్తున్నారు. ఇన్ని హత్యలు చేసిన వ్యక్తికి ఎవరైనా సహకరించారా అనే కోణంలో కూడా దర్యాప్తు సాగుతోంది. త్వరలోనే నిందితుడిని అదుపులోకి తీసుకుంటామని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. న్యాయవ్యవస్థపై భరోసా కల్పించేలా నిందితుడిని ఉరి తీయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. పోక్సో కేసులో నిందితుడు బెయిల్‌పై రావడం చట్టంలోని డొల్లతనాన్ని ఎత్తి చూపుతోంది. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఆరుగురు హత్యల ఘటనతో పోలీసు యంత్రాంగంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. హోం శాఖను పర్యవేక్షించడంలో సీఎం రేవంత్ రెడ్డి విఫలమయ్యారని స్పష్టమవుతోంది. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వారు నేరాల కట్టడిపై దృష్టి సారించాలి.

## షాబాద్ ఆరు హత్యలపై హరీశ్ రావు తీవ్ర విమర్శలు

- **ప్రభుత్వం, పోలీసుల వైఫల్యమే కారణమని ఆరోపణ**

**విశాలభారతి, సిద్దిపేట :** రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో చోటుచేసుకున్న ఆరుగురి హత్య ఘటనపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. ఈ ఘటన రాష్ట్ర ప్రభుత్వ, పోలీసుల వైఫల్యానికి నిదర్శనమని ఆరోపించారు. సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన హరీశ్ రావు.. పోక్సో కేసు నిందితుడిని అరెస్ట్ చేయడంలో పోలీసులు నిర్లక్ష్యం వహించారని, అదే కారణంగా ముగ్గురు చిన్నారులతో సహా ఆరుగురు ప్రాణాలు కోల్పోయారని విమర్శించారు. గతంలో మైనర్ బాలికపై జరిగిన అత్యాచారం కేసులో నిందితుడిపై కఠిన చర్యలు తీసుకుని ఉంటే ఈ దారుణం జరిగేది కాదని అన్నారు. బాధిత కుటుంబం తమకు ప్రాణహాని ఉందని పోలీసులను ఆశ్రయించినా సరైన రక్షణ కల్పించలేదని ఆరోపించారు. హత్యకు గురైన కుటుంబంలో ప్రస్తుతం మిగిలిన వికలాంగ బాలిక భవిష్యత్తుపై హరీశ్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. ఆ బాలిక పేరిట ప్రభుత్వం రూ.కోటి రూపాయలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి, ఆమె సంరక్షణ బాధ్యతను పూర్తిగా తీసుకోవాలని డిమాండ్ చేశారు.



బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ మహిళా నేతలను అరెస్ట్ చేయడం దుర్మార్గమని అన్నారు. సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, పద్మా దేవేందర్ రెడ్డిలను అరెస్ట్ చేయడాన్ని ఆయన ఖండించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, పోలీస్ వ్యవస్థను ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగిస్తోందని ఆరోపించారు. పోలీస్ స్టేషన్లు ల్యాండ్ సెటిల్‌మెంట్లకు కేంద్రాలుగా మారాయని విమర్శించారు. హోంమంత్రిగా, ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు నిర్వహించడంలో విఫలమయ్యారని, నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ విద్యతోనే విజయానికి బలమైన పునాది

- 'ఆరంభ్' కార్యక్రమంలో విద్యార్థులకు ఎస్సై భార్గవ్ గౌడ్ ప్రేరణాత్మక సందేశం
- తెలంగాణ మోడల్ స్కూల్‌లో మిస్టర్ స్మార్ట్, మిస్ స్మార్ట్ ఎంపిక – విద్యార్థుల్లో ఉత్సాహం





**విశాలభారతి / ఎల్లారెడ్డి :** ప్రభుత్వ విద్యాసంస్థలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉత్తమ వేదికలని నాగిరెడ్డిపేట ఎస్సై భార్గవ్ గౌడ్ పేర్కొన్నారు. గోపాల్‌పేటలోని తెలంగాణ మోడల్ స్కూల్ & జూనియర్ కళాశాలలో శనివారం ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలికే 'ఆరంభ్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తాను కూడా ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే చదివి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, కృషి, పట్టుదలతో నేటి స్థాయికి చేరుకున్నానని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన అధ్యాపకులు, మెరుగైన మౌలిక వసతులు, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన అన్ని అవకాశాలు ఉన్నాయని వివరించారు. జీవితంలో లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎ. రాంప్రసాద్ సేవలను ప్రత్యేకంగా ప్రశంసించిన ఎస్సై, భారత వైమానిక దళంలో 20 ఏళ్లపాటు సేవలందించిన ఆయన అనుభవం విద్యార్థులకు ఎంతో ప్రేరణనిస్తోందన్నారు. విద్యార్థుల అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తున్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బందిని అభినందించారు. జీహెచ్ఎం జెడ్పీహెచ్ఎస్ మల్తుమ్మెదకు చెందిన వెంకట్ రాజు మాట్లాడుతూ... విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వమే విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, వినోదాత్మక ఆటలతో ఆకట్టుకున్నారు. జూనియర్లకు ఘన స్వాగతం పలుకుతూ ప్రత్యేక విందును ఏర్పాటు చేశారు.

**మిస్టర్ స్మార్ట్ – మిస్ స్మార్ట్ ఎంపిక:**

2026-27 విద్యా సంవత్సరానికి నిర్వహించిన ప్రత్యేక పోటీల్లో శివ ప్రణవి 'మిస్ స్మార్ట్' గా, షేక్ ఉమన్ 'మిస్టర్ స్మార్ట్' గా ఉపాధ్యాయుల బృందం ఎంపిక చేసింది. విజేతలను సభలో ఘనంగా అభినందించారు.

**ఆంగ్లంపై భయం వద్దు – ప్రిన్సిపాల్ రాంప్రసాద్:**

సంస్థ ప్రిన్సిపాల్ ఎ. రాంప్రసాద్ మాట్లాడుతూ... విద్యార్థులు ఆంగ్ల భాషను భయపడకుండా అంకితభావంతో నేర్చుకోవాలని సూచించారు.

# పట్టిస్తే రూ. 2 లక్షల రివార్డ్

- షాబాద్ దైవాలగూడలో రాజ్ కుమార్ అనే వ్యక్తి ఆరుగురిని చంపేశాడు
- నిందితుడి ఆచూకీ తెలిపిన వారికి రూ. 2 లక్షల రివార్డు
- ముమ్మర గాలింపు, 15 బృందాలతో పోలీసులు వేట
- సమాచారం కోసం 8712665324కి కాల్ చేయండి
- వివరాలు రహస్యంగా ఉంచుతామని పోలీసుల హామీ
- హెచ్చరిక, నిందితుడికి సహకరిస్తే కఠిన చర్యలు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం దైవాలగూడ గ్రామంలో జరిగిన ఆరుగురి దారుణ హత్యలు యావత్ రాష్ట్రాన్ని దిగ్భ్రాంతికి గురిచేశాయి. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా సాగిన ఈ కిరాతక కృత్యానికి పాల్పడిన రాజ్ కుమార్ కోసం ఫ్యూచర్ సిటీ పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. నిందితుడు తప్పించుకు తిరుగుతుండటంతో పోలీసులు ప్రజల సహకారాన్ని కోరారు. సమాచారాన్ని అందించే వారికి రూ. 2 లక్షల నగదు బహుమతిని ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి అధికారికంగా ప్రకటించారు. ఈ నేరస్తుడి ఆచూకీ పసిగట్టేందుకు అధికారులు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. క్షేత్రస్థాయిలో ఉన్న 15 పోలీసు బృందాలు నిందితుడి కోసం గాలింపు చేపట్టాయి. నేరస్తుడిని పట్టుకునే వరకు ఈ సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుందని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. సమాజంలో ఇటువంటి అసాంఘిక శక్తులు స్వేచ్ఛగా తిరగడం అత్యంత ప్రమాదకరమని ప్రజలు భావిస్తున్నారు. నిందితుడి కదలికల పైన అత్యంత నిఘా ఉంచిన పోలీసులు అతడు ఎటువైపు వెళ్లాడో ఆరా తీస్తున్నారు. అతడు ప్రయాణించిన వాహన మార్గాలు, వెళ్లిన దిశల గురించి ఎవరైనా ఖచ్చితమైన సమాచారం ఇస్తే రివార్డు సొంతం చేసుకోవచ్చు. దైవాలగూడ ప్రాంతంలో చోటుచేసుకున్న ఈ దారుణంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిందితుడిని నేరుగా పట్టుకున్నా లేక సమాచారం అందించినా రూ. 2 లక్షల చెక్కును వెంటనే అందజేస్తామని సీపీ తరుణ్ జోషి హామీ ఇచ్చారు. హత్యలు చేసిన నిందితుడిని వీలైనంత త్వరగా న్యాయస్థానం ముందు నిలబెట్టాలనే లక్ష్యంతో పోలీస్ శాఖ పని చేస్తోంది. గడిచిన 48 గంటల్లో దాదాపు 200 మందిని పోలీసులు ప్రశ్నించారు. నిందితుడి ఫోటోలు, వీడియో ఫుటేజీలను పంపిణీ చేసి పట్టుకునేందుకు అన్ని రకాల ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నారు. హత్యల దర్యాప్తు పర్యవేక్షణ కోసం చేవెళ్ల పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కంట్రోల్ రూం ద్వారా నిరంతరం నిందితుడి ఆచూకీని సేకరిస్తున్నారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులను చూస్తే తక్షణమే 8712665324 నెంబరుకి కాల్ లేదా వాట్సాప్ ద్వారా సమాచారం అందించాలని అధికారులు కోరుతున్నారు. మీ సమాచారం అత్యంత గోప్యంగా ఉంచబడుతుందని సీపీ భరోసా ఇచ్చారు. రివార్డు పొందే క్రమంలో మీకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకమైన పద్ధతిని పాటిస్తున్నారు. ఇప్పటికే 150 పైగా ఫిర్యాదులను క్షేత్రస్థాయి సిబ్బంది పరిశీలిస్తున్నారు. నిందితుడికి ఆశ్రయం కల్పించినా లేక సహకరించినా వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరికలు జారీ చేశారు. బాధ్యతాయుతమైన పౌరులు తమ ప్రాంతంలో జరిగే కదలికలను గమనించి పోలీసులకు సమాచారం చేరవేయాలని సూచిస్తున్నారు. నిందితుడు రాజ్ కుమార్ గతంలో కూడా నేరచరిత్ర కలిగి ఉండవచ్చని ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. ఈ హత్యల వెనుక గల కారణాలు, వ్యక్తిగత కక్షలు, ఆర్థిక లావాదేవీల కోణంలో విచారణ ముమ్మరంగా సాగుతోంది. ఆరుగురు వ్యక్తులను హతమార్చడం అంటే అది సాధారణ విషయం కాదని, దీని వెనుక ప్రణాళికాబద్ధమైన కుట్ర ఉందని పోలీసులు అనుమానిస్తున్నారు. ఫోరెన్సిక్ నిపుణుల సాయంతో సంఘటనా స్థలంలో సేకరించిన ఆధారాలను విశ్లేషిస్తున్నారు. నిందితుడి రక్తపు నమూనాలు, వేలిముద్రలు, ఇతర సాంకేతిక ఆధారాల సహాయంతో గాలింపు వేగవంతమైంది. ప్రస్తుతం రాజ్ కుమార్ ఫోన్ స్విచ్ ఆఫ్ లో ఉండటంతో అతడి గమ్యస్థానాన్ని గుర్తించేందుకు సైబర్ క్రైమ్ నిపుణులు ప్రయత్నిస్తున్నారు. నిందితుడు సరిహద్దులు దాటి వెళ్లకుండా అంతర్రాష్ట్ర చెక్‌పోస్టుల వద్ద భారీ పోలీసు బలగాలను మోహరించారు. నిందితుడిని పట్టుకునేందుకు ప్రజలు సహకరించాలి. సాధారణ పౌరుల భద్రత కోసం పోలీస్ శాఖ చేస్తున్న ఈ ప్రయత్నానికి విశేష స్పందన లభిస్తోంది. నిందితుడి వివరాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో అతడు చిక్కుకునే అవకాశం ఎక్కువగా ఉంది. ఒక్క చిన్న క్లూ కూడా నిందితుడిని పట్టుకునేందుకు పెద్ద ఆయుధంగా మారుతుందని అధికారులు భావిస్తున్నారు. ఎవరైనా నిందితుడి గురించి సమాచారం ఇచ్చేటప్పుడు వారి పేర్లు, వివరాలను రహస్యంగా ఉంచడం మా ప్రాధాన్యత అని డీఎస్పీ స్థాయి అధికారి తెలిపారు. నేరస్థులను పట్టుకోవడంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని నిరూపితమవుతోంది. ప్రస్తుతం 50 గ్రామాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆరుగురి మరణానికి కారణమైన వ్యక్తిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని పోలీస్ యంత్రాంగం కఠినంగా వ్యవహరిస్తోంది. చట్టం తన పని తాను చేసుకుపోతుందని, నిందితుడు త్వరలోనే పోలీసుల అదుపులోకి వస్తాడని ప్రజలు ఆశిస్తున్నారు. సమాజంలో శాంతియుత వాతావరణాన్ని కాపాడటానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాల్సిన సమయం ఇది. నిందితుడికి ఎవరైనా సహకరిస్తే కఠిన శిక్షలు పడతాయని, అది దేశద్రోహం కింద పరిగణించబడుతుందని అధికారులు స్పష్టం చేశారు. మీరు అందించే ప్రతి సమాచారం ఒక బాధితుడికి న్యాయం చేకూర్చే దిశగా వేసే అడుగుగా భావించండి. రాజ్ కుమార్ ఆచూకీ కోసం గాలింపు బృందాలు గాలింపును తీవ్రతరం చేశాయి. 24 గంటల పాటు నిరంతరం కంట్రోల్ రూం సిబ్బంది ఫోన్ కాల్స్ అందుకుంటున్నారు. ఈ ఘటనపై హోం శాఖ కూడా దృష్టి సారించింది. నిందితుడిని బంధించేందుకు ఉన్న అన్ని మార్గాలను అన్వేషిస్తున్నాము. ఈ క్రమంలో నిందితుడి ఫోటోలను షేర్ చేస్తూ స్థానికులను అప్రమత్తం చేస్తున్నారు. సామాన్య ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించే క్రమంలో పోలీసులు చేస్తున్న ఈ కృషికి అందరి మద్దతు అవసరం.

# పడవ బోల్తా.. 18 మంది భారతీయుల మృతి

**విశాలభారతి, అంతర్జాతీయం:**

వియత్నాంలోని ఫుక్వాక్ ద్వీపం సమీపంలో చోటుచేసుకున్న ఘోర బోటు ప్రమాదం యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. విహారయాత్ర కోసం ఎంతో ఉత్సాహంగా వెళ్లిన పర్యాటక బృందం సముద్రపు అలల ఉధృతికి బలవ్వడం అత్యంత బాధాకరం. మొత్తం ముప్పై రెండు మంది భారతీయులతో ప్రయాణిస్తున్న స్పీడ్‌బోట్ అకస్మాత్తుగా బోల్తా పడటంతో ఈ విషాదం సంభవించింది. ప్రాథమిక అంచనాల ప్రకారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన సుమారు పద్దెనిమిది మంది పర్యాటకులు జలసమాధి అయ్యారు. ప్రముఖ సెల్‌ఫోన్ కంపెనీకి చెందిన వ్యాపార భాగస్వాములు ఈ విదేశీ పర్యటనలో భాగంగా వెళ్లగా ఊహించని రీతిలో మృత్యువు వారిని కబళించింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక అధికారులు, ఇతర పర్యాటక బోట్ల సిబ్బంది రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. సముద్ర గర్భంలో చిక్కుకున్న వారిని కాపాడటానికి గాలింపు చేపట్టినప్పటికీ అధిక ప్రాణ నష్టం జరగడం అందరినీ కలచివేస్తోంది. మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. వియత్నాం పర్యటనలో ఉన్న భారతీయ పర్యాటక బృందం ఫుక్వాక్‌లోని ఆన్‌థోయ్ ద్వీపం వద్ద సముద్ర ప్రయాణం చేస్తూ ఈ ప్రమాదానికి గురైంది. సముద్రంలో ఆ సమయంలో అలల ఉధృతి చాలా ఎక్కువగా ఉన్నట్లు స్థానిక నివేదికలు చెబుతున్నాయి. బోటు ప్రయాణిస్తున్న సమయంలో ఒక్కసారిగా తీవ్రమైన అలలు తాకడంతో అది అదుపు తప్పి బోల్తా పడింది. ప్రమాదం జరిగిన అతి తక్కువ సమయంలోనే చుట్టుపక్కల ఉన్న ఇతర పర్యాటక బోట్లు సంఘటనా స్థలానికి చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభించాయి. అయితే ప్రమాదం జరిగిన తీరు పట్ల పర్యాటకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. చాలా మంది టూరిస్టులు బోటు లోపలే చిక్కుకుపోవడంతో ప్రాణాలు దక్కించుకునే అవకాశం లేకుండా పోయింది. సహాయక చర్యల్లో పాల్గొన్న వారు తెలిపిన వివరాల ప్రకారం మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఈ దుర్ఘటనపై వియత్నాం అధికార యంత్రాంగం అత్యున్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించింది. ఈ హృదయ విదారక ఘటనపై వియత్నాంలోని భారత ఎంబసీ అధికారులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. స్థానిక అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ




సహాయక చర్యలను వేగవంతం చేశారు. బాధితుల కుటుంబాలకు తక్షణ సమాచారం అందించేందుకు, సహాయం కోసం రెండు ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లను హనోయ్, హోచిమిన్ సిటీలలో ఏర్పాటు చేశారు. ఏదైనా సమాచారం కోసం హోచిమిన్ సిటీలోని అధికారులు ఈ నంబర్లకు: +84 36 281 7930, +84 91 552 37 14, +84 33 452 0414 సంప్రదించాలని కోరారు. హనోయ్ కంట్రోల్ రూమ్ నంబర్: +84 91 308 9165 ను కేటాయించారు. క్షేత్రస్థాయిలో బాధితులకు అవసరమైన వైద్య సహాయం, మృతదేహాలను స్వదేశానికి తరలించే ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. భారత ఎంబసీ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ బాధితుల కుటుంబాలకు భరోసా ఇస్తున్నారు. ఈ క్లిష్ట సమయంలో ఎంబసీ అధికారులు బాధితులకు అన్ని రకాలుగా అండగా ఉంటున్నారు. విదేశీ పర్యటనలకు వెళ్లే పర్యాటకుల భద్రతపై ఈ దుర్ఘటన మరోమారు చర్చకు దారితీస్తోంది. వియత్నాంలో ఇలాంటి ఘోర ప్రమాదాలు గతంలో కూడా చోటుచేసుకోవడం పర్యాటకుల గుండెల్లో గుబులు రేపుతోంది. సరిగ్గా ఏడాది క్రితం జూలై 2025లో హా లాంగ్ బే వద్ద తుఫాను ప్రభావంతో జరిగిన బోటు ప్రమాదంలో 20 మంది చిన్నారులతో పాటు 35 మంది పర్యాటకులు మృతి చెందారు. ఆ విషాదం మరువకముందే ఇప్పుడు సముద్రపు అలల ఉధృతికి మన దేశానికి చెందిన పద్దెనిమిది మంది భారతీయులు బలికావడం టూరిజం భద్రతా ప్రమాణాల పట్ల తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. పర్యాటక ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లు, తుఫాను హెచ్చరికల పట్ల సిబ్బంది అప్రమత్తతపై ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాల సమయంలో సముద్ర ప్రయాణాలు ఎంతటి ప్రమాదకరమో ఈ ఘటనలు ప్రపంచానికి గుర్తు చేస్తున్నాయి. కఠినమైన నిబంధనలు అమలు చేయాల్సిన అవసరం ఉంది. ప్రమాదం జరిగిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న ఇతర బోట్ల సిబ్బంది రెస్క్యూ ఆపరేషన్ చేపట్టినా ఫలితం తక్కువగా ఉంది. సముద్రంలో అలలు చాలా బలంగా ఉండటంతో బోటును నిలబెట్టడం సాధ్యం కాలేదు. ప్రాణాలతో బయటపడిన వారు ఆనాటి భీతావహ దృశ్యాలను వివరిస్తుంటే ఆందోళన కలుగుతోంది. బోటు లోపల ఉన్న వారు బయటకు రావడానికి ప్రయత్నిస్తున్న క్రమంలోనే నీటి ప్రవాహం వారిని లోపలికి లాగేసింది. పలువురు పర్యాటకులు సముద్రంలో గల్లంతైనట్లు సమాచారం అందడంతో వారికోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. సహాయక సిబ్బంది, డైవర్లు సముద్ర గర్భంలో ముమ్మరంగా గాలిస్తున్నారు. మృతుల వివరాలు ఇంకా పూర్తిగా బయటకు రావాల్సి ఉంది. అధికారికంగా మృతుల సంఖ్యను ధృవీకరించే వరకు స్థానిక అధికారులు వేచి చూస్తున్నారు. వారి కుటుంబ సభ్యులు తమ వారి ఆచూకీ కోసం తీవ్ర ఆందోళనతో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ప్రమాదంలో మరణించిన వారు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన వ్యాపార భాగస్వాముల కుటుంబాలకు చెందిన వారు కావడం బాధాకరం. ప్రముఖ కంపెనీల ప్రతినిధులు, వారి కుటుంబాలు కలిసి ఈ పర్యటనను ప్లాన్ చేసుకున్నారు. ఊహించని రీతిలో జరిగిన ఈ విషాదంతో వారు పర్యటనను అర్ధాంతరంగా ముగించాల్సి వచ్చింది. కేంద్ర ప్రభుత్వం మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపింది. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికారులు కూడా ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. మృతదేహాలను వీలైనంత త్వరగా వారి స్వస్థలాలకు తరలించేందుకు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. ప్రభుత్వం మృతుల కుటుంబాలకు నష్టపరిహారం అందించే అంశాన్ని కూడా పరిశీలిస్తోంది. భవిష్యత్తులో విదేశీ పర్యటనలకు వెళ్లే భారతీయులకు తగిన జాగ్రత్తలు, భద్రతా సూచనలు అందించాలని నిర్ణయించారు. ఇటువంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని విదేశీ ప్రభుత్వాలను కోరడం జరుగుతోంది. తుది వివరాల కోసం అందరూ ఎదురుచూస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలపై పూర్తిస్థాయి దర్యాప్తు జరగాలని బాధితుల బంధువులు డిమాండ్ చేస్తున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలి

- ఆరుగురి మరణాలకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం
- బాధితులను పరామర్శించకపోవడం దారుణం
- నేరాల అదుపులో యంత్రాంగం విఫలం
- బీఆర్ఎస్ నేతల అరెస్టులు అన్యాయం
- రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి దారుణంగా దిగజారిపోయింది. హోం మంత్రిగా, ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు నిర్వర్తించడంలో ఘోరంగా విఫలమయ్యారు. నైతిక విలువలు ఉంటే వెంటనే పదవికి రాజీనామా చేయాలని మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. షాబాద్‌లో జరిగిన ఆరుగురి దారుణ హత్యలు ప్రభుత్వ వైఫల్యానికి పరాకాష్టగా నిలిచాయి. ఇవి కేవలం నేరాలు కావు, ముమ్మాటికీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జరిగిన హత్యలేనని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని, శాంతిభద్రతలను కాపాడటంలో యంత్రాంగం పూర్తిగా చేతులెత్తేసిందని ఆయన విమర్శించారు. ప్రభుత్వం తన బాధ్యతను విస్మరించి, ప్రజల ప్రాణాలను గాలికి వదిలేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఉన్న భద్రత కనుమరుగై, నేరగాళ్లు యథేచ్ఛగా దాడులు చేస్తున్నారంటే అది పాలకుల అసమర్థతకు నిదర్శనమని హరీష్‌రావు నేరుగా ముఖ్యమంత్రిని టార్గెట్ చేస్తూ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. షాబాద్ ఘటనపై సిద్దిపేటలో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీష్ రావు ప్రభుత్వ తీరును తీవ్రంగా ఎండగట్టారు. నిండు ప్రాణాలు పోతుంటే ప్రభుత్వానికి కనీసం మానవత్వం లేదా అని ఆయన ప్రశ్నించారు. ఇంతటి ఘోరం జరిగినప్పటికీ ముఖ్యమంత్రి కనీసం ఘటనా స్థలానికి వెళ్లకపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. ఏడు దశాబ్దాల క్రితం ఉన్న పద్ధతులు ప్రస్తుత ప్రభుత్వంలో కనిపిస్తున్నాయని, అరాచకాలు పెరిగిపోతున్నాయని ఆయన హెచ్చరించారు. ఆరుగురి ప్రాణాలు గాలిలో కలిసిపోతుంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోవడం దారుణమని ఆయన పేర్కొన్నారు. ప్రాణ నష్టం జరిగినప్పుడు ప్రజలకు బాసటగా నిలవాల్సిన బాధ్యత పాలకులపై ఉంటుంది. కానీ ఈ ప్రభుత్వం బాధితులను పరామర్శించకుండా, బాధ్యతల నుండి తప్పించుకోవాలని చూస్తోందని ఆయన ఆరోపణలు చేశారు. ప్రభుత్వ వైఫల్యం వల్ల ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని, రక్షణ లేని వ్యవస్థలో బతకడం కష్టతరంగా మారిందని హరీష్ రావు విమర్శల దాడిని తీవ్రతరం చేశారు. గతంలో అత్యాచారానికి గురైన బాధితురాలి తల్లి న్యాయం కోసం పోలీసు స్టేషన్ల చుట్టూ తిరిగినా అధికారులు స్పందించలేదని హరీష్‌రావు వెల్లడించారు. సుమారు పది నెలల కాలంలో నమోదైన నేరాల గణాంకాలను పరిశీలిస్తే రాష్ట్రంలో పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతుందని ఆయన లెక్కలు చెప్పారు. సుమారు రెండు వందల యాభైకి పైగా చోరీలు, డెబ్బైకి పైగా దారుణ హత్యలు జరిగాయని ఆయన డేటాతో సహా వివరించారు. అత్యాచార ఘటన జరిగిన సమయంలోనే పోలీసులు స్పందించి ఉంటే, ఈ ఆరుగురి హత్యలు జరిగేవి కావని ఆయన స్పష్టం చేశారు. బాధితులకు న్యాయం చేయడంలో పోలీసులు పూర్తిగా విఫలమయ్యారని, కనీసం నిందితుడిని కూడా అరెస్ట్ చేయలేకపోతున్నారని ఆయన మండిపడ్డారు. అధికారుల నిర్లక్ష్యం వల్లనే నేరగాళ్లు మరింత రెచ్చిపోతున్నారని, ప్రభుత్వ పర్యవేక్షణ లోపం వల్లే క్రైమ్ రేటు విపరీతంగా పెరిగిపోయిందని ఆయన ఘాటుగా విమర్శించారు. నిందితులను పట్టుకోవడంలో చేతకాని పోలీసులు, బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులను మాత్రం అడ్డుకుంటున్నారని హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రులు తమ బాధ్యతగా బాధితుల కుటుంబాలను ఓదార్చేందుకు వెళ్తుంటే, వారిని అరెస్టులు చేయించడం దారుణమని అన్నారు. పోలీసులు చేస్తున్న వేధింపులు చూస్తుంటే, ఈ ప్రభుత్వం నేరస్తులకు అండగా ఉందా లేక బాధితులకు న్యాయం చేస్తుందా అన్న సందేహాలు తలెత్తుతున్నాయని ఆయన పేర్కొన్నారు. సుమారు వందమందికి పైగా బీఆర్ఎస్ కార్యకర్తలను, నేతలను పోలీసులు నిర్బంధించడం ద్వారా తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని మూడు వందల ప్రాంతాలలో పోలీస్ వ్యవస్థ బలహీనపడిందని, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని గణాంకాలతో సహా నిరూపిస్తామని హరీష్‌రావు సవాల్ విసిరారు. ప్రజల ప్రాణాలతో ఆడుకునే అధికారం ప్రభుత్వానికి లేదని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం తన వైఫల్యాలను ఒప్పుకోవడానికి బదులుగా, ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేయడం హేయమని హరీష్ రావు విమర్శించారు. గతంలో జరిగిన వందలాది నేరాల జాబితాను చూపిస్తూ, ప్రభుత్వం అసమర్థతను కళ్లకు కట్టారు. క్రైమ్ జరిగిన ప్రతిసారీ దర్యాప్తు పేరుతో కాలయాపన చేస్తూ, బాధితులకు న్యాయం చేయకుండా మభ్యపెడుతున్నారని ఆయన మండిపడ్డారు. నిందితుల ఫోన్ కాల్స్ డేటా, వారి కదలికల లెక్కలు సేకరించడంలో పోలీసులు అట్టర్ ఫ్లాప్ అయ్యారని ఆయన ఎద్దేవా చేశారు. ప్రభుత్వానికి రాజకీయ కక్షలు తప్ప, ప్రజా క్షేమం పట్టడం లేదని ఆయన విమర్శించారు.

# నువ్ మళ్లీ గెలవడం కలే..!



**మొదటిపేజీ తరువాయి**

అంధకారంలోకి వెళ్తోందని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి మాటల్లోని అబద్ధాలు, పిచ్చి వాగుడు తప్ప ప్రజా ప్రయోజనం ఏమాత్రం లేదని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును కేటీఆర్ తప్పుబట్టారు. మేడిగడ్డ బ్యారేజీతో సంబంధం లేకుండానే గోదావరి బేసిన్‌లోని రిజర్వాయర్లను నింపే అవకాశం ఉందని స్పష్టం చేశారు. కన్నెపల్లి దగ్గర లక్షలాది క్యూసెక్కుల నీరు వృథాగా కిందికి పారుతున్నా, ప్రభుత్వం ఎత్తిపోయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం గోదావరిలో నదీ ప్రవాహం 97 మీటర్ల ఎత్తులో ఉన్నందున, ఒక్క బటన్ నొక్కితే నీటిని లిఫ్ట్ చేయవచ్చని వివరించారు. ఈ నీటిని ఎత్తిపోస్తే రానున్న 100 రోజుల్లో సుమారు 200 టీఎంసీల నీటిని నిల్వ చేసి, మిడ్ మానేరు, లోయర్ మానేరు, మల్లన్న సాగర్ వంటి ప్రాజెక్టులను సస్యశ్యామలం చేయవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే ఈ నీటిని పక్క రాష్ట్రానికి వదిలేస్తూ, తెలంగాణను కరువు కోరల్లోకి నెట్టే కుట్ర చేస్తోందని కేటీఆర్ ధ్వజమెత్తారు. మేడిగడ్డ బ్యారేజీ కుప్పకూలుతుందని రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని కేటీఆర్ కొట్టిపారేశారు. గత 500 ఏళ్లలో రానంత 28.5 లక్షల క్యూసెక్కుల వరదను తట్టుకున్న నిర్మాణం అది అని పేర్కొన్నారు. భద్రాచలం మునిగిపోతుందని తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని దుయ్యబట్టారు. పోలవరం ప్రాజెక్టు వల్లే భద్రాచలానికి ప్రమాదం పొంచి ఉందని, కాళేశ్వరానికి ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఇప్పటికే అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టుల వద్ద గ్రౌటింగ్ పనులు పూర్తయ్యాయని, అక్కడ నీటిని నిల్వ చేసే సామర్థ్యం ఉందని ఇంజనీర్లు చెబుతున్నా సర్కారు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. పక్క రాష్ట్రం పట్టిసీమ ద్వారా నీటిని తోడుకుంటుంటే, మన ముఖ్యమంత్రి మాత్రం తెలంగాణ నీటిని వృథాగా వదిలేస్తూ రైతుద్రోహిగా మిగిలిపోతున్నాడని కేటీఆర్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీకి సంచుల్లో డబ్బులు పంపుతూ ఈఎంఐ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. తన గురువు కోసం తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. ప్రాజెక్టుల గురించి కనీస అవగాహన లేకుండా, పిచ్చి మాటలు మాట్లాడుతున్న రేవంత్ రెడ్డికి తెలంగాణ అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి రాజకీయంగా అస్థిరంగా ఉంటూ, అర్ధరాత్రి బీజేపీతో, పగలు కాంగ్రెస్‌తో కలిసి తన కేసుల భయం నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ తయారు చేసిన క్రమశిక్షణ గల సైనికుడు హరీష్‌రావు గురించి మాట్లాడే నైతికత రేవంత్ రెడ్డికి లేదని అన్నారు. పార్టీలు మారుతూ రాజకీయాలు చేసే వ్యక్తులు ఇతరుల గురించి మాట్లాడటం సిగ్గుచేటని, రేవంత్ రెడ్డి తన తీరును మార్చుకోకపోతే తగిన గుణపాఠం తప్పదని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణలో వర్షపాతం లోపం, ఎల్నినో ప్రభావంతో కరువు పరిస్థితులు నెలకొన్నాయని వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. రిజర్వాయర్లు సగానికి పైగా ఖాళీగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ క్లిష్ట సమయంలో ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించి, నీటిని ఎత్తిపోసేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని రిటైర్డ్ ఇంజనీర్లు కూడా లేఖ రాశారు. అయినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సూచనలను పెడచెవిన పెట్టి, కేవలం రాజకీయ కక్షలతో ప్రజలను మోసం చేస్తోంది. రోజూ ఒక హుస్సేన్ సాగర్ స్థాయిలో ఒక టీఎంసీ నీటిని ఎత్తిపోసే అవకాశం ఉన్నా, రేవంత్ రెడ్డి మొండిగా వ్యవహరిస్తున్నారు. నీటిని ఎత్తిపోయకుండా ఇలాగే వృథాగా వదిలేస్తే, తెలంగాణ రైతాంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోతుందని, దీనికి పూర్తి బాధ్యత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిదేనని కేటీఆర్ మరోసారి స్పష్టం చేశారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ రానున్న రోజుల్లో భారీ కార్యాచరణ ఉంటుందని కేటీఆర్ హెచ్చరించారు. మరో రెండు మూడు వారాల పాటు ప్రభుత్వం చేస్తున్న ఈ కుట్రలను ప్రజలకు వివరిస్తామని, ఆ తర్వాత రైతన్నలతో కలిసి నిరసనలకు దిగుతామని వెల్లడించారు. రైతుల ప్రయోజనాలే పరమావధిగా తమ పార్టీ పోరాటం చేస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. అబద్ధపు సర్వేల పేరుతో ప్రజలను మభ్యపెట్టడం మానుకొని, అభివృద్ధిపై దృష్టి పెట్టాలని రేవంత్ రెడ్డికి సూచించారు. తాము చేపట్టిన ప్రాజెక్టులను పూర్తి స్థాయిలో వినియోగించుకుంటేనే తెలంగాణ సస్యశ్యామలం అవుతుందని ఆయన నొక్కి చెప్పారు. రేవంత్ రెడ్డి తన అజ్ఞానాన్ని, అబద్ధాలను పక్కనపెట్టి, రైతుల కన్నీళ్లను తుడిచే దిశగా నిర్ణయాలు తీసుకోవాలని, లేదంటే ప్రజలు తిరగబడటం ఖాయమని కేటీఆర్ తన ప్రసంగంలో స్పష్టమైన సంకేతాలు పంపారు.

# మీడియా సమావేశంలో పాల్గొన్నపెద్దపల్లి



**విశాలభారతి గోదావరిఖని:** పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి, సింగరేణి పరిరక్షణ, కేంద్ర ప్రభుత్వ వైఖరిపై పెద్దపల్లి ఎంపీ శ్రీ గడ్డం వంశీకృష్ణ గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత రెండేళ్లుగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన సమస్యలను పార్లమెంట్‌లో నిరంతరం ప్రస్తావిస్తూ, వాటి పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తున్నామని తెలిపారు.పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఇప్పటివరకు సుమారు రూ.8,000 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు (FOBs), రోడ్ ఓవర్ బ్రిడ్జిలు (ROBs) నిర్మాణానికి రూ.500 కోట్ల నిధులు కేటాయించేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు.గోదావరిఖని ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి రూ.150 కోట్ల నిధులు కేటాయించే దిశగా కృషి చేస్తున్నామని, సింగరేణి రిటైర్డ్ కార్మికులకు నెలకు రూ.10,000 పెన్షన్ అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఒత్తిడి తెచ్చినట్లు వెల్లడించారు. సింగరేణి ప్రాంతంలోని బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలని పార్లమెంట్‌లో కేంద్ర మంత్రిని ప్రశ్నించినట్లు తెలిపారు. తాడిచెర్ల కోల్ బ్లాక్2ను సింగరేణికి కేటాయించడం వల్ల సంస్థ ఆర్థికంగా మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.సింగరేణి బొగ్గు బ్లాక్‌లను ప్రైవేట్ సంస్థలకు అప్పగించిన సమయంలో బీఆర్ఎస్, బీజేపీ ఎంపీలు పార్లమెంట్‌లో ఎందుకు ప్రశ్నించలేదని ఆయన నిలదీశారు.

బీజేపీ నాయకులు ఎన్నికల సమయంలో మతపరమైన నినాదాలతో కాంగ్రెస్‌పై విమర్శలు చేశారని, అయితే అయోధ్యలో భారీ విలువైన బంగారు ఆభరణాల దొంగతనం జరిగిన ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. నీట్ పరీక్షల నిర్వహణలో జరిగిన అవకతవకలపై కూడా కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, దీనిపై సమగ్ర విచారణ జరగాలని డిమాండ్ చేశారు.ఈఎస్ఐ ఆసుపత్రి, ఎయిర్‌పోర్ట్ వంటి కీలక ప్రాజెక్టుల విషయంలో రాజకీయ కుట్రలు జరుగుతున్నాయని, తెలంగాణకు రావాల్సిన పలు అభివృద్ధి ప్రాజెక్టులను బీజేపీ అడ్డుకుంటోందని ఆరోపించారు. పెద్దపల్లి ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయబోనని, కేంద్ర ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తీసుకువస్తూ నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు.

## ఘనంగా పసుమాములలో గౌని భాస్కర్ గౌడ్ జన్మదిన వేడుకలు

- **మాజీ సర్పంచ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, యువజన నాయకులు**



**అబ్దుల్లాపూర్‌మెట్, విశాల భారతి :** పెద్ద అంబర్‌పేట్ డివిజన్ పరిధిలోని పసుమాముల గ్రామ మాజీ సర్పంచ్, మాజీ కౌన్సిలర్ గౌని భాస్కర్ గౌడ్ జన్మదిన వేడుకలు శుక్రవారం రాత్రి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చెట్టి నవీన్ గౌడ్, బాబు గౌడ్ తోపాటు పలువురు యువజన నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.గ్రామాభివృద్ధి, ప్రజా సేవలో ఆయన అందించిన సేవలను కొనియాడుతూ, భవిష్యత్తులోనూ ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గౌని భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ..తన జన్మదినాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆదరణ, అభిమానమే తనకు మరింత సేవ చేసేందుకు స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

- **ఆల్ ఇండియా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ డైరెక్టర్ షిజు అగస్టీన్**



**ముషీరాబాద్,విశాల భారతి:** గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సంకల్పంతో రాష్ట్రవ్యాప్తంగా 500 మండలాల్లో 500 మంటసరి పాఠశాలలను ప్రారంభిస్తున్నట్లు ఆల్ ఇండియా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ డైరెక్టర్ షిజు ఆగస్టిన్ తెలిపారు. శనివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆల్ ఇండియా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్, గ్రామీణ విద్యా జ్యోతి భారత్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.గ్రామీణ పట్టణ ప్రాంతాలకు నాణ్యమైన మంటసరి విద్యను అందించేందుకు విద్యాసంస్థల ప్రారంభానికి మహిళా పారిశ్రామికవేత్తలకు భాగస్వాములను చేసేందుకు పాఠశాలలను స్థాపిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ విద్యారంగంలో ఒక చారిత్రక ఉద్యమానికి శ్రీకారం చుట్టామని వివరించారు. మిషన్ తెలంగాణ 500 పేరుతో కేవలం పాఠశాలలు మాత్రమే కాదని తెలంగాణలో విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్యను అందించేందుకు ఈ కార్యక్రమానికి ముందుకొచ్చినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ విద్యా జ్యోతి భారత్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు డాక్టర్ సోమశేఖర్, డైరెక్టర్ శ్రీనివాస్ రాంబట్, శివరామకృష్ణ, మోహన్ సింగ్, శేఖర్ రావు, ప్రభాకర్, భాగ్య, యాదగిరి, కృష్ణ, సాయిలు, రవి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన బసవరాజు శ్రీనివాస్

- **రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ అంశాలపై ఆత్మీయ చర్చ**



**అబ్దుల్లాపూర్ మెట్, విశాల భారతి :** తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిను తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, సమకాలీన అంశాలపై ఇరువురు ఆత్మీయంగా చర్చించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన అభిప్రాయాలను పంచుకున్నారు. అనంతరం బసవరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులు, మార్గదర్శనం తనకు ఎంతో ప్రేరణనిచ్చాయని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు తమవంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు.

## కుంట్లూర్‌లో యువజన కాంగ్రెస్‌కు కొత్త జోష్

- **డివిజన్ అధ్యక్షుడిగా ఎరుకల సాయి కుమార్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా భీమగౌని అజయ్ గౌడ్ నియామకం – పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నాయకుల పిలుపు**




**అబ్దుల్లాపూర్ మెట్, విశాల భారతి :** ఇబ్రహీం పట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు వెదిరె సికిందర్ రెడ్డి అధ్యక్షతన పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో కుంట్లూర్ డివిజన్ యువజన కాంగ్రెస్ కమిటీకి నూతన నియామకాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎరుకల సాయి కుమార్ గౌడ్ కుంట్లూర్ డివిజన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా, భీమగౌని అజయ్ గౌడ్ ను ఉపాధ్యక్షుడిగా నియమించి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సాయి కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ విధానాలను యువతలోకి విస్తృతంగా తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయడంలో నూతన కమిటీ కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. నూతనంగా నియమితులైన అధ్యక్షుడు ఎరుకల సాయి కుమార్ గౌడ్, ఉపాధ్యక్షుడు భీమగౌని అజయ్ గౌడ్ మాట్లాడుతూ.. పార్టీ నాయకత్వం తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ యువతను కాంగ్రెస్ పార్టీ వైపు మరింతగా ఆకర్షించేందుకు, పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు నాయకులు, పార్టీ శ్రేణులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## సహకార ఎన్నికలలో విజయం సాధించిన శ్రీ భక్త మార్కండేయ స్వామి ప్యానెల్



- **అధ్యక్షులుగా బడుగు మోహన్ బాబు ప్రమాణ స్వీకారం**

**చౌటుప్పల్ విశాలభారతి:** చౌటుప్పల్ చేనేత సహకార సంఘానికి శుక్రవారం జరిగిన ఎన్నికలలో"శ్రీ భక్త మార్కండేయ స్వామి" ప్యానల్ అభ్యర్థులందరు ఘన విజయం సాధించారు. చేనేత సహకార సంఘం నూతన అధ్యక్షులుగా అధ్యక్షులు బడుగు మోహన్ బాబు,ఉపాధ్యక్షులు గోశిక శ్రీకాంత్,ప్రధాన కార్యదర్శి కాటబత్తిని భీమయ్య,కోశాధికారి బడుగు సావిత్రి,గౌరవ సభ్యులు
**గోశిక నరసింహ,గోశిక లక్ష్మీపతి, దోర్నాల లక్ష్మీనారాయణ,**
పాపని రామకృష్ణ,బత్తుల మానస లు శనివారం ప్రమాణ స్వీకారం చేశారు.ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్,19వ వార్డు కౌన్సిలర్ పిల్లలమర్రి మధుసూదన్,టిడిపి మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ బడుగు లక్ష్మయ్య,చౌటుప్పల్ మాజీ ఎంపీపీ చిక్క నరసింహ,చౌటుప్పల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు కందగట్ల బిక్షపతి మరియు గోశిక చక్రపాణి,చౌటుప్పల మాజీ మాజీ ఎంపీటీసీ పెద్ద కృష్ణ,ధర్మకర్త శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవస్థానం ధర్మకర్త బడుగు శ్రీరాములు,శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవస్థానం అధ్యక్షులు బడుగు జయప్రకాష్,శ్రీ భావన ఋషి కళానికేతన్ అధ్యక్షులు బడుగు బాలరాజు,ప్రముఖ చేనేత కళాకారులు బత్తుల చంద్రయ్య మరియు చేనేత పారిశ్రామికులు,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సంఘం అధ్యక్షులు బడుగు మోహన్ బాబు మాట్లాడుతూ.. సంఘం అభివృద్ధికి కృషి చేస్తూ గతంలో మా నాన్నగారు చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలను ఏ విధంగా పారిశ్రామికులకు అందించారో,వారి బాటలోనే నడుస్తూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తూ పారిశ్రామికులకు అందవలసినటువంటి ప్రభుత్వ స్కీములు,సంఘం ద్వారా అందించవలసినటువంటి చేనేత వృత్తులపై ప్రత్యేకంగా దృష్టి సాదిస్తూ ముందుకు వెళ్తానని సభాముఖంగా తెలియజేశారు.

## ఉద్యోగ హామీలు అమలు చేయాలి

- **వెంటనే పీఆర్సీ, పెండింగ్ డీఏలు ప్రకటించాలి**
- **టీఎస్‌యూటీఎఫ్ డిమాండ్**



**మోటకొండూర్, విశాల భారతి :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఉద్యోగ హామీలన్నింటినీ తక్షణమే అమలు చేసి, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) నాయకులు డిమాండ్ చేశారు. మోటకొండూర్ మండలంలో శనివారం టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు మాట్లాడుతూ, ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి వెంటనే కొత్త పీఆర్సీ ప్రకటించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను విడుదల చేయాలని కోరారు.అలాగే సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని, ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని, గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరినీ 0,10 పద్దు పరిధిలోకి తీసుకురావాలని, గురుకుల పాఠశాలల పని వేళలను ఉపాధ్యాయులు, విద్యార్థులకు అనుకూలంగా మార్చాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ఆలస్యం చేయకుండా తక్షణ చర్యలు చేపట్టాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాజగోపాల్, మండల అధ్యక్షుడు సుదర్శన్, మండల ప్రధాన కార్యదర్శి శంకర్, కోశాధికారి పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ ర్యాలీ మధ్య పిఏసిఎస్సి నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం



- **రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం**
- **విప్ బీర్ల ఐలయ్య**

**తుర్కపల్లి, విశాల భారతి:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (PACS) నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం అట్టహాసంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా హాజరై నూతన పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి ముందు తుర్కపల్లి మండల కేంద్రం నుంచి PACS కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన పాలకవర్గానికి ఘన స్వాగతం పలికారు. నినాదాలతో మండల కేంద్రం మార్మోగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో తుర్కపల్లి PACS చైర్మన్‌గా ధరావత్ శంకర్ నాయక్తో పాటు నూతన పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, సహకార సంఘాలు రైతుల ఆర్థిక బలోపేతానికి వెన్నెముకలాంటివని అన్నారు. రైతులకు రుణాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా, సకాలంలో అందిస్తూ సంఘాన్ని ఆదర్శ సహకార సంస్థగా తీర్చిదిద్దాలని నూతన పాలకవర్గానికి సూచించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, రైతుల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. సహకార వ్యవస్థను మరింత బలోపేతం చేసి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్ఠం చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, PACS డైరెక్టర్లు, అధికారులు, రైతులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కమిటీలో ఫోక్స్ పర్సన్ గా పోకల దేవదాస్

**పార్టీకి నాపై ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటా**
**పోకల దేవదాస్ జిల్లా ఫోక్స్ పర్సన్**




**చిట్యాల విశాలభారతి:** మండలంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు కు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జిల్లా కాంగ్రెస్ కమిటీలో ఫోక్ పర్సన్ గా నియమించింది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ స్పోర్ట్స్ పర్సన్ (జిల్లా అధికార ప్రతినిధి)పోకల దేవదాసు మాట్లాడుతూ.. పార్టీ నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వోమ్ము చేయనని, పార్టీ నిర్ణయానికి కట్టుబడి పని చేస్తానని జిల్లా పార్టీ నేతలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తానని అయన తెలిపారు. నా ఈ నియామకానికి సహకరించిన నకిరేకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ వేముల వీరేశం కి, నల్గొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఉన్న కైలాష్ నేతకి,టి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## మండల మహిళా సమాఖ్య కమిటీ ఎన్నిక



**తిరుమలగిరి, విశాల భారతి :** తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో శనివారం రోజు న మండల మహిళా సమాఖ్య కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమానికి కోటమ్మ అధ్యక్షత వహించగా ,ముఖ్యఅతిథిగా దేవరం మల్లీశ్వరి మాట్లాడుతూ మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్ కావాలని అదేవిధంగా మహిళల మీద జరుగుతున్న అత్యాచారం ఖండించాలని అన్నారు. మహాలక్ష్మి పథకం 2500 ఇవ్వాలని, మహిళలు అన్ని రంగాలలో ముందుండేలా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. కమిటీ అధ్యక్షురాలుగా పోరెల్ల ముత్తమ్మ, ప్రధాన కార్యదర్శిగా జంపాల స్వరూప, వర్కింగ్ ప్రెసిడెంట్గా అమనగంటి వెంకటమ్మ,ఉపాధ్యక్షులుగా సుంచు మాధవి లను ఎన్నుకోవడం జరిగింది.

## ప్రశాంత్‌కు రాష్ట్ర స్థాయి ఉత్తమ సేవల పురస్కారం



**ఆదిలాబాద్ జిల్లా, విశాలభారతి:** గ్రామీణ ప్రాంత ప్రజలకు కామన్ సర్వీస్ సెంటర్ (సీఎస్సీ) ద్వారా ప్రభుత్వ, డిజిటల్ సేవలను సమర్థవంతంగా అందిస్తూ విశిష్ట సేవలు అందించిన ఇచ్చోడకు చెందిన కొండ ప్రశాంత్ రాష్ట్ర స్థాయి ఉత్తమ సేవల పురస్కారాన్ని అందుకున్నారు.హైదరాబాద్‌లోని బిర్లా ప్లానెటోరియంలోని భాస్కర ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించిన 17వ సీఎస్సీ దివస్ వేడుకల సందర్భంగా ఈ ప్రతిష్టాత్మక అవార్డును ఆయనకు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఏఎస్ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, సీఎస్సీ రాష్ట్ర హెడ్ విఘ్నేష్ చేతుల మీదుగా కొండ ప్రశాంత్ ఈ పురస్కారాన్ని స్వీకరించారు.గ్రామీణ ప్రజలకు వివిధ ప్రభుత్వ పథకాలు, డిజిటల్ సేవలు, ఆన్‌లైన్ సౌకర్యాలను చేరువ చేస్తూ, సీఎస్సీ సేవలను సమర్థవంతంగా అమలు చేయడంలో ఆయన చూపిన కృషి, అంకితభావం, సేవా దృక్పథానికి గుర్తింపుగానే ఈ రాష్ట్ర స్థాయి అవార్డును అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ప్రజలకు సులభతరంగా సేవలు అందించాలనే లక్ష్యంతో నిరంతరం పనిచేస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ సేవల విస్తరణకు కొండ ప్రశాంత్ అందిస్తున్న సేవలు ఆదర్శప్రాయమని అధికారులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పలువురు అధికారులు, సహచరులు, మిత్రులు, శ్రేయోభిలాషులు కొండ ప్రశాంత్‌ను అభినందిస్తూ, ఆయన సాధించిన ఈ ఘనత ఇచ్చోడ ప్రాంతానికే కాకుండా మొత్తం జిల్లా ప్రజలకు గర్వకారణమని అన్నారు. రాష్ట్ర స్థాయిలో లభించిన ఈ గుర్తింపు యువతకు స్ఫూర్తిదాయకమని వారు అభిప్రాయపడ్డారు.

## తిరుమలగిరి చేనేత సహకార సంఘం అధ్యక్షునిగా బ్రహ్మం



**విశాలభారతి : తిరుమలగిరి;** చేనేత సహకార సంఘం ఎన్నికల అధికారి పి ఇందిరా ఆధ్వర్యంలో శనివారం తిరుమలగిరి చేనేత సహకార సంఘానికి ఎన్నికలు నిర్వహించగా అధ్యక్షునిగా తిరుమలగిరి మున్సిపల్ కేంద్రానికి చెందిన వంగరి బ్రహ్మం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఏలే అంజయ్య, కార్యదర్శిగా చింతకింది సోమనారాయణ, కోశాధికారిగా ఏలే మల్లయ్య, డైరెక్టర్లుగా ఏలే శ్రీనివాస్, చింతకింది యాదగిరి, మద్దూరి శేషగిరి, తుమ్మ కళావతి, మద్దూరి విజయ లు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా అధ్యక్షులు వంగరి బ్రహ్మం మాట్లాడుతూ తిరుమలగిరి చేనేత సహకార సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రతిఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**విశాలభారతి గోదావరిఖని:** గోదావరిఖని లో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను శనివారం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పరిశీలించారు.ఈ కార్యక్రమం లో భాగంగా ఫోర్‌క్లెయిన్ ప్రాంతంలో హిందూ, ముస్లిం, క్రైస్తవుల స్మశానవాటికల అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించి, పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎల్‌బీ నగర్, జవహర్ నగర్ ప్రాంతాల్లో కొనసాగుతున్న రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి, ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు అందేలా పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సూచించారు. అలాగే గోదావరి తీరంలోని ఆధునిక శవదహన యంత్రాన్ని పరిశీలించి, ప్రజలకు మెరుగైన సేవలు అందే విధంగా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. అనంతరం ఎస్‌టీపీ (STP) నిర్మాణ పనులను కూడా పరిశీలించి, పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, ఆర్జీ1 జీఎం లలిత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సింగరేణి అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మణికొండలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి పర్యటన

- **నరేందర్ రెడ్డిని పరామర్శించిన రామచంద్ర రావు**



**రాజేంద్రనగర్,విశాల భారతి :** మణికొండ డివిజన్‌లో భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు పర్యటించారు. ఈ సందర్భంగా మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకర్ల నరేందర్ రెడ్డి గారి నివాసానికి వెళ్లి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. నరేందర్ రెడ్డి గారి ఆరోగ్య పరిస్థితిని వివరంగా తెలుసుకున్న రామచంద్ర రావు , ఆయన త్వరగా పూర్తిగా కోలుకుని తిరిగి ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని, వైద్యుల సూచనలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు నరేందర్ రెడ్డి గారి సేవలను గుర్తుచేసుకుంటూ, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పార్టీ కార్యకర్తలు కూడా పెద్ద ఎత్తున హాజరై సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. అంజన్ కుమార్ గౌడ్ , మణికొండ మున్సిపాలిటీకి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం సాదాసీదాగా అయినప్పటికీ ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

# ఆదరించి అభిమానించే గుణం కేవలం భారతీయులకు మాత్రమే

- **ఒక గొప్ప ఆధ్యాత్మిక దేవాలయం భద్రాది**
- **బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి**



ముషీరాబాద్ విశాల భారతి: సనాతన ధర్మం ప్రకారం ఆదరించి అభిమానించే గుణం కేవలం భారతీయులకు మాత్రమే ఉందని బిసి కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి అన్నారు. ఇలాంటి భారతదేశంలో పుట్టడం భారతీయుల అందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. శనివారం భద్రాది లోని శ్రీరామచంద్రుని కుందారం గణేష్ చారి తన కుటుంబ సభ్యులతో కలిసి కళ్యాణం నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఒక్క గొప్ప ఆధ్యాత్మిక దేవాలయం భద్రాది శ్రీ రామచంద్ర స్వామి సన్నిధి అని అన్నారు. యుగయుగాలకు మానవులకు ఆదర్శం శ్రీరామచంద్రుడు అని పేర్కొన్నారు. భారతదేశంలో సనాతన ధర్మాన్ని అభివృద్ధి పరుస్తూ దేవాలయాలను దర్శిస్తూ హిందూ సంప్రదాయాన్ని పాటిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారత సంస్కృతిని ప్రపంచ దేశాలకు తెలియజేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జయలక్ష్మి, సాయి కృష్ణ, జ్ఞానోదర, బ్రహ్మచారి, ఉమాదేవి, శ్రీకాంత్, సుచరిత తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఎరుకల ఉద్యమకారులను గుర్తించండి

- **జీవో నెంబర్ 631 ప్రకారం న్యాయం చేయాలి**
- **తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు**



**ముషీరాబాద్, విశాల భారతి:** జీవో నెంబర్ 631 ప్రకారం తెలంగాణ ఎరుకల ఉద్యమకారులను గుర్తించి న్యాయం చేయాలని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు డిమాండ్ చేశారు. శనివారం సెక్రెటేరియట్ వద్ద ఉన్న ఉద్యమకారుల దీపం కార్యాలయంలో గుర్తింపు కమిటీ చైర్మన్ కేశవరావు, ఎమ్మెల్సీ కోదండరాం, అద్దంకి దయాకర్, మాజీ ఎమ్మెల్సీ రాముల్ నాయక్ ను తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం ప్రతినిధులు కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం లోకిని రాజు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ప్రజాసంఘాలు రాజకీయ జేఏసీ తోపాటు వివిధ రాజకీయ పార్టీలతో కలిసి ఎరుకల కులస్తులు అనేక నిరసన కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో తెగించి వంట వార్పు, మిలియన్ మార్చ్, ధర్నాలు, రాస్తారోకో కార్యక్రమాల్లో పాల్గొని లాఠీ దెబ్బలు అరెస్టులకు గురయ్యామని తెలిపారు. సాధించిన తెలంగాణలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎరుకల ఉద్యమకారులను గుర్తించలేదని, కనీసం కాంగ్రెస్ ప్రభుత్వమైన మాకు న్యాయం చేయాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ఉద్యమకారులను గుర్తించడం కోసం కమిటీ వేయడానికి స్వాగతిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కూతాడి రవికుమార్, కోనేటి నరసింహ, కూతాడి సాయి, సుధాకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఏఐతో స్మార్ట్ సీవర్ నిర్వహణకు శ్రీకారం

- **ప్రాజెక్ట్ శూద్'ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు**



**శేరిలింగంపల్లి,విశాల భారతి;** ఏఐ ఆధారిత సీవర్ గవర్నెన్స్ ప్లాట్‌ఫామ్ 'ప్రాజెక్ట్ శూద్'ను ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు శనివారం టీవర్క్స్‌లో ప్రారంభించారు. హైదరాబాద్‌కు చెందిన డీప్‌టెక్ స్టార్టప్ ది బాట్ ఫ్యాక్టరీ రూపొందించిన ఈ వ్యవస్థ రోబోటిక్స్, కృత్రిమ మేధస్సు, ప్రిడిక్టివ్ అనలిటిక్స్‌తో సీవర్ వ్యవస్థను పర్యవేక్షిస్తుంది. డ్రైనేజీ బ్లాకేజీలను ముందుగానే గుర్తించి హెచ్చరికలు జారీ చేయడంతో పాటు, వర్షాకాలంలో ఓవర్‌ఫ్లో సమస్యలను తగ్గించడంలో ఇది దోహదపడుతుందని మంత్రి తెలిపారు. పైలట్ పరీక్షలు విజయవంతమయ్యాయని, త్వరలో విస్తృత స్థాయిలో అమలు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో వాటర్ బోర్డు ఎండీ అశోక్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి బియ్యం అందించిన కాంగ్రెస్ నాయకులు




**విశాలభారతి కరకగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కరకగూడెం మండలం, కలవల నాగారం గ్రామానికి చెందిన కొరిపెల్లి అండమ్మ ఇటీవల మరణించగా, వారి దశదిన కర్మల నిమిత్తం కుటుంబ సభ్యులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఆర్థిక సహకారంతో 25 కేజీల బియ్యాన్ని, అలాగే కన్నాయిగూడెం సర్పంచ్ కల్తీ విజయ్ స్వయంగా మరో 25 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కునుసోత్ సాగర్, మండల నాయకులు భూక్య రాందాస్ , కోడెం నాగేశ్వరరావు పాల్గొని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా

- **ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



**అశ్వాపురం, విశాల భారతి :** పినపాక నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండలంలో విస్తృతంగా పర్యటించిన ఆయన చింతిర్యాల కాలనీలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. అదేవిధంగా గొందిగూడెంలో ఇందిరమ్మ ఇల్లు, రామచంద్రాపురంలో సర్పంచ్ ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు ప్రారంభించడంతోపాటు మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రి నిర్వహణ స్థితిగతులు, రికార్డులను పరిశీలించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బందికి సూచించారు. వెంకటాపురం గ్రామంలో చేతిపంపులను ప్రారంభించిన అనంతరం ప్రభుత్వ ప్రాథమికొన్నత పాఠశాలను సందర్శించి విద్యా బోధన, విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం కు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. వెంకటాపురం గ్రామంలో ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తతతో ఉండాలని సిబ్బందిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు, సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, బూరెడ్డి వెంకటరెడ్డి, సర్పంచ్ లు మచ్చా నరసింహారావు, బూరెడ్డి స్వాతి, యేనిక ఉషారాణి, సప్కా పిచ్చయ్య, యెట్టి నరేష్, కుంజా జాను, మడకం మూలమ్మ, కోండ్రు అంజమ్మ, తాటి వెంకటలక్ష్మి ఉపసర్పంచ్ లు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# షాబాద్‌లో మారణహోమం.. ఆరుగురి దారుణ హత్య

- **పోక్సో కేసు నేపథ్యం..? నిందితుడి కిరాతకం షాక్‌కు గురిచేసిన ఘటన**
- **భార్య, పిల్లలు సహా ఆరుగురిని హతమార్చిన రాజు కుమార్ కోసం 7 బృందాలతో గాలింపు**

**షాబాద్, విశాల భారతి :** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలో ఘోర ఘటన చోటుచేసుకుంది. ఒకేరోజు ఆరుగురిని కిరాతకంగా హతమార్చిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. ఈ మారణహోమానికి పాల్పడిన నిందితుడు స్వయంగా తన తల్లిదండ్రులకు ఫోన్ చేసి "నేనే ఆరుగురిని చంపాను" అని చెప్పడం సంచలనంగా మారింది. పోలీసుల ప్రాథమిక సమాచారం ప్రకారం... నిందితుడు పాత కక్షతో ఈ దారుణానికి ఒడిగట్టినట్లు తెలుస్తోంది. పోక్సో కేసు నమోదు చేయించారనే ఆగ్రహంతో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురిని అత్యంత క్రూరంగా హతమార్చినట్లు అనుమానిస్తున్నారు.

**రెండు వేర్వేరు ప్రాంతాల్లో హత్యలు**

ఒక ప్రాంతంలో ముగ్గురిని, మరోచోట ముగ్గురిని చంపినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనతో షాబాద్ పరిసర ప్రాంతాలు ఒక్కసారిగా భయాందోళనలకు గురయ్యాయి.

**"నేను కూడా చచ్చిపోతున్నా.. నిందితుడి హెచ్చరిక**

హత్యల అనంతరం నిందితుడు తన తల్లిదండ్రులకు ఫోన్ చేసి "కొద్దిసేపట్లో నేను కూడా ప్రాణాలు తీసుకుంటున్నాను" అని చెప్పడంతో పోలీసులకు అలర్ట్ వచ్చింది. అయితే పోలీసులు అక్కడికి చేరుకునేలోపే నిందితుడు ఆత్మహత్యాయత్నం చేసినట్లు సమాచారం.

**భారీగా పోలీసుల మోహరింపు**

విషయం తెలియగానే ఉన్నతాధికారులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. సీపీ తరుణ్ జోషి, డీసీపీ యోగేష్ గౌతం ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్‌లతో పరిశీలనలు చేపట్టారు.

**దర్యాప్తు కొనసాగుతోంది**

ఈ దారుణానికి అసలు కారణాలు ఏమిటి? పాత కక్షలా? కుటుంబ కలహాలా? అన్న కోణంలో పోలీసులు లోతైన దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

**మృతుల వివరాలు:**

చిట్యాల రుక్కమ్మ (65)
చిట్యాల లక్ష్మీ (45)
మైనర్ బాలిక (17)
పార్వతి సరిత (30)
పరీక్షిత్ (3)
దైవిక్షిత్ (2)

ఈ ఘటనతో షాబాద్ ప్రాంతం మొత్తం విషాదంలో మునిగిపోయింది. ప్రజల్లో తీవ్ర భయం నెలకొంది.



# విద్యార్థుల భవిష్యత్తుకు బీఆర్ఆర్ చేయూత



- **ప్రభుత్వ పాఠశాలల్లో 300 మంది విద్యార్థులకు ఉచిత స్టూడెంట్ డైరీలు**
- **మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని బూడిద రామ్‌రెడ్డి హామీ**

**అబ్దుల్లాపూర్ మెట్, విశాల భారతి :** ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ విద్యాసంస్థలకు ధీటుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో బీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా స్టూడెంట్ డైరీలను పంపిణీ చేశారు. స్థానిక జెడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 300 మంది విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి పొందారు. గ్రామ సర్పంచ్ కందికంటి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు డైరీలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కందికంటి విజయ్ కూమర్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, జ్ఞాపకశక్తి, బాధ్యత వంటి మంచి లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి అన్ని రంగాల్లో ప్రతిభ కనబర్చి గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నదే తమ ఫౌండేషన్ లక్ష్యమని తెలిపారు. స్టూడెంట్ డైరీల ద్వారా ప్రతిరోజూ పాఠశాలలో ఇచ్చే హోంవర్క్, ఇతర విద్యా కార్యక్రమాల వివరాలు తల్లిదండ్రులకు సులభంగా తెలిసి పిల్లల చదువుపై నిరంతర పర్యవేక్షణ సాధ్యమవుతుందని చెప్పారు. రోజువారీ అంశాలను డైరీలో నమోదు చేయడం వల్ల విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి, నిబద్ధత, క్రమశిక్షణ మరింత పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలకు అవసరమైన ఇతర మౌలిక సదుపాయాలను కూడా దశలవారీగా అందజేస్తామని బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఇందుకు గ్రామ పంచాయతీ పాలకవర్గం, పాఠశాల యాజమాన్యం ఆయనకు, బీఆర్ఆర్ ఫౌండేషన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ దూస శంకర్ ముదిరాజ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఈర్లపల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులు కన్నె భరత్ యాదవ్, ఎడవల్లి సుష్మిత రమేశ్ గుప్తా, ఏర్పుల హరికృష్ణ, కందికంటి అనూష ప్రవీణ్, ప్రధానోపాధ్యాయులు సింగు నర్సయ్య, ఉపాధ్యాయులు, యువజన నాయకుడు నేమురాగోముల కరుణ్, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కుంట్లూర్ చౌరస్తాలో ట్రాఫిక్ నరకం

- **గంటల తరబడి వాహనాల నిలిచిపోవడంతో విద్యార్థులు, ఉద్యోగులు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు – ప్రజాప్రతినిధులు, అధికారులు వెంటనే స్పందించాలని స్థానికుల డిమాండ్**



**అబ్దుల్లాపూర్‌మెట్, విశాల భారతి :** నాగోల్ సర్కిల్ పరిధిలోని కుంట్లూర్ డివిజన్ చౌరస్తా రోజురోజుకు తీవ్రమైన ట్రాఫిక్ సమస్యకు కేంద్రంగా మారింది. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో వాహనాల రద్దీ విపరీతంగా పెరగడంతో చౌరస్తాలో భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడి ప్రజలు గంటల తరబడి రోడ్డుపైనే నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. పాఠశాల, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగరీత్యా కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు, వ్యాపారులు, ఇతర ప్రయాణికులు నిత్యం ట్రాఫిక్‌లో చిక్కుకుని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అత్యవసర సేవలకు వెళ్లే వాహనాలు కూడా ట్రాఫిక్ కారణంగా ఆలస్యమవుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై పలుమార్లు ట్రాఫిక్ పోలీసులకు, సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి శాశ్వత పరిష్కారం కనిపించలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజురోజుకు పెరుగుతున్న వాహనాల రద్దీకి అనుగుణంగా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టకపోవడంతో సమస్య మరింత తీవ్రమవుతోందని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు, ట్రాఫిక్ పోలీసులు, సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక చొరవ చూపి కుంట్లూర్ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయడం, అవసరమైన చోట రహదారి విస్తరణ చేపట్టడం, రద్దీ సమయాల్లో అదనపు ట్రాఫిక్ సిబ్బందిని నియమించడం వంటి చర్యలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు అత్యవసరంగా స్పందించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# 17వ వార్డు అభివృద్ధికి ప్రకాష్ గౌడ్ కీలక పాత్ర – ఉషారాణి కృతజ్ఞతలు



**రాజేంద్రనగర్,విశాల భారతి ;** నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు అభివృద్ధికి మీరు అందించిన అపూర్వమైన సహకారం, ప్రోత్సాహం మరియు దిశానిర్దేశానికి మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. మీ చొరవతో మిషన్ భగీరథ నీటి సరఫరా, కమ్యూనిటీ హాల్ నిర్మాణం, ఆధునిక డ్రైనేజీ వ్యవస్థలు, సీసీ రోడ్లు, పైప్‌లైన్ విస్తరణ, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు మరియు కరెంట్ పోల్స్ ఏర్పాటు, ఇమాక్స్ ఎల్ఈడి వీధి దీపాలు, శ్మశానవాటికల అభివృద్ధి వంటి పలు మౌలిక సదుపాయాల పనులు విజయవంతంగా పూర్తి కావడం విశేషం. ఈ అభివృద్ధి పనుల ద్వారా మా వార్డు ప్రజల జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడ్డాయి. అదేవిధంగా పెన్షన్లు, రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా మీరు చూపిన శ్రద్ధ ప్రశంసనీయం. మా వార్డు అభివృద్ధికి సంబంధించి మేము ప్రతిపాదించిన ప్రతి అంశంపై మీరు సానుకూలంగా స్పందించి, వాటిని కార్యరూపంలోకి తీసుకురావడంలో అందించిన అండదండలు ఎల్లప్పటికీ స్మరణీయాలు. మా 17వ వార్డు ప్రజల తరఫున, అలాగే నా వ్యక్తిగత తరఫున, మీకు మరోసారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, మీ నాయకత్వంలో నార్సింగి మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాము.

**ఇట్లు,**
**కోటిగారి ఉషారాణి**
**మాజీ విద్యా కమిటీ చైర్మన్**
**మాజీ వార్డు సభ్యురాలు**
**మాజీ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు**
**మాజీ కౌన్సిలర్, 17వ వార్డు, నార్సింగి మున్సిపాలిటీ**

# చైతన్య యూనివర్సిటీలో రక్తదాన శిబిరం



**మొయినాబాద్ , విశాలభారతి:** హిమాయత్‌నగర్‌లోని చైతన్య డీమ్డ్‌టుబి యూనివర్సిటీ, టిక్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం రక్తదాన శిబిరం, ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. యూనివర్సిటీ వ్యవస్థాపకులు, ఛాన్సలర్ డాక్టర్ సి.హెచ్.వి. పురుషోత్తం రెడ్డి, వైస్ చాన్సలర్ ఆచార్య జి. శంకర్ లింగం, రిజిస్ట్రార్ ఆచార్య ఎం. రవీందర్ శిబిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ రక్తదానం మహాదానమని, ఒక యూనిట్ రక్తం పలువురి ప్రాణాలను కాపాడగలదని అన్నారు. ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేసి సమాజానికి సేవ చేయాలని, విద్యార్థులు విద్యతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్నారు.

కార్యక్రమంలో టిక్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీకాంత్, డీన్ ఫార్మసీ ఆచార్య జి. కుమారస్వామి, డీన్ అలైడ్ హెల్త్ సైన్సెస్ (ఇన్‌చార్జి) ఆచార్య బి. శ్రీలత, బయోటెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ వి. శ్రీలేఖ, ఫిజియోథెరపీ విభాగాధిపతి డాక్టర్ ఏ. సతీష్ కుమార్, రక్తదాన శిబిరం సిబ్బంది, అసిస్టెంట్ రిజిస్ట్రార్ & పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ గాదె రాంబాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ఫారాలు వెంటనే సమర్పించాలి

- **మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్**



**మొయినాబాద్: (విశాలభారతి)** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్-స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో భాగంగా ఓటర్లు తమ ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తిగా నింపి సంబంధిత బీఎల్‌వోలకు లేదా వార్డు కార్యాలయాల్లో వెంటనే సమర్పించాలని మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ సూచించారు.జిల్లా కలెక్టర్ (ఈఆర్ఓ) ఆదేశాల మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఆన్‌లైన్ ప్రక్రియ జూలై 12న కూడా యథావిధిగా కొనసాగనున్నట్లు తెలిపారు. ఇంటింటికి వచ్చే బీఎల్‌వోలకు ఫారాలను అందజేయడం లేదా వార్డు కార్యాలయంలో సమర్పించడం ద్వారా నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు. గడువు సమీపిస్తున్నందున ఫారాలను సరైన వివరాలతో నిర్ణీత సమయంలో సమర్పించని పక్షంలో ఓటరు జాబితాలో పేరు నమోదుకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని, తద్వారా ఓటు హక్కును కోల్పోయే పరిస్థితి ఏర్పడవచ్చని మున్సిపల్ కమిషనర్ హెచ్చరించారు.

# పోలీసుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

- **డ్యూటీలో ఫిట్‌గా ఉండేందుకు పోలీసులకు ఆరోగ్య పరీక్షలు**



**రాజేంద్రనగర్,విశాల భారతి :** అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో పోలీసు సిబ్బందికి ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని మ్యాక్స్ విజన్ హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బందికి గుండె సంబంధిత పరీక్షలు, కంటి పరీక్షలు, రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిలు వంటి పలు ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. అదనంగా ఇతర సాధారణ వ్యాధుల పరీక్షలు కూడా చేసి, అవసరమైన వారికి మందులు మరియు వైద్య సలహాలను అందించారు.పోలీసు సిబ్బంది ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండి తమ విధులను సమర్థంగా నిర్వహించేందుకు ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ శిబిరం నిర్వహణకు మ్యాక్స్ విజన్ హాస్పిటల్ అందించిన సహకారం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం టి. శ్రీనివాస్, ఏసీపీ గారి ప్రోత్సాహం మరియు ఎస్. శ్రీనివాస్, ఐపీఎస్, డీసీపీ రాజేంద్రనగర్ మార్గదర్శకత్వంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా అత్తాపూర్ ఎస్‌హెచ్ఓ కె. నాగేశ్వరరావు మాట్లాడుతూ పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహిస్తామని తెలిపారు.

# శంషాబాద్‌లో అనుమానాస్పద మృతి కేసు నమోదు



**రాజేంద్రనగర్,విశాల భారతి :** శంషాబాద్ మండల పరిధిలోని పెద్ద తుప్ర తాండలో ఒక వృద్ధుడు ఆకస్మికంగా మృతి చెందిన ఘటన కలకలం రేపింది. ఈ ఘటనపై శంషాబాద్ పోలీస్ స్టేషన్‌లో అనుమానాస్పద మృతి ( అన్ న్యాచురల్ డెత్ ) కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం, బీహార్ రాష్ట్రంలోని బక్సర్ జిల్లా మగ్రావోన్ గ్రామానికి చెందిన సచితా రామ్ (66), శ్రీకాంత్ రామ్, సునీల్ కుమార్, శ్యామ్ తదితరులు సుమారు 45 రోజుల క్రితం శంషాబాద్‌కు వచ్చి పెద్ద తుప్ర తాండలో ఒక గదిని అద్దెకు తీసుకుని కార్మికులుగా పనిచేస్తున్నారు. ఈ నెల 10వ తేదీ ఉదయం సుమారు 9 గంటల సమయంలో స్థానిక రైతులు పొలాల్లో గట్లు తీయడానికి పనికి పిలవడంతో సచితా రామ్ మరియు శ్రీకాంత్ రామ్ ఒక పొలానికి వెళ్లగా, ఫిర్యాదుదారుడు అనిల్ కుమార్ రామ్, సునీల్ కుమార్, శ్యామ్ మరో పొలంలో పనికి వెళ్లారు. సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో సచితా రామ్ అకస్మాత్తుగా పొలంలో కుప్పకూలిపోవడంతో పక్కనే ఉన్న రైతు మున్న, శ్రీకాంత్ రామ్ కలిసి అతన్ని గట్టు పైకి తీసుకువచ్చారు. విషయం తెలుసుకున్న అనిల్ కుమార్ రామ్ వెంటనే అక్కడికి చేరుకొని పరిశీలించగా, అప్పటికే సచితా రామ్ మృతి చెందినట్లు గుర్తించారు. మృతుడు హార్ట్ అటాక్ లేదా ఇతర అనారోగ్య కారణాలతో మృతి చెందినట్లుగా భావిస్తున్నామని, ఎవరిపైనా ఎటువంటి అనుమానం లేదని ఫిర్యాదుదారుడు పోలీసులకు తెలిపాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు శంషాబాద్ ఇన్స్పెక్టర్ కె. నరేందర్ రెడ్డి తెలిపారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్**



**విశాలభారతి, మంథని:** విద్యార్థులు మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, సామాజిక మాధ్యమాలను బాధ్యతాయుతంగా వినియోగించాలని, సైబర్ నేరాల పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని మంథని పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మంథని గురుకుల పాఠశాలలో శనివారం విద్యార్థులు, వారి తల్లిదండ్రుల కోసం మత్తు పదార్థాల దుష్ప్రభావాలు, సామాజిక మాధ్యమాల ప్రభావం, సైబర్ నేరాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, పిల్లలను సరైన మార్గంలో తీర్చిదిద్దే బాధ్యత కేవలం పోలీసులు, ఉపాధ్యాయులు లేదా వైద్యులదే కాదని, అందులో అత్యంత కీలకమైన పాత్ర తల్లిదండ్రులదేనని అన్నారు.పిల్లల వ్యక్తిత్వ నిర్మాణం కుటుంబం నుంచే ప్రారంభమవుతుందని, చిన్నప్పటి నుంచే మంచి విలువలు, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన జీవన విధానాన్ని అలవర్చాలని సూచించారు. కొంతమంది తల్లిదండ్రులు పిల్లలను గట్టిగా మందలిస్తే ఇంటి నుంచి వెళ్లిపోతారేమో లేదా ఏదైనా అఘాయిత్యానికి పాల్పడతారేమో అనే భయంతో అవసరమైన క్రమశిక్షణను పాటించడంలో వెనుకడుగు వేస్తున్నారని తెలిపారు. పిల్లలు కొన్నిసార్లు అలాంటి మాటలతో తల్లిదండ్రులను భయపెట్టే ప్రయత్నం చేస్తారని, అలాంటి బెదిరింపులకు భయపడకుండా ప్రేమతో పాటు క్రమశిక్షణతో వారిని సరైన మార్గంలో నడిపించాలని సూచించారు.తల్లిదండ్రులు ప్రతిరోజూ పిల్లలతో మాట్లాడాలని,వారి స్నేహితుల వర్గం, మొబైల్ ఫోన్ వినియోగం, సామాజిక మాధ్యమాల వినియోగంపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. తల్లిదండ్రుల అప్రమత్తత,ప్రేమ, మార్గదర్శకత్వంతోనే పిల్లలను చెడు అలవాట్ల నుంచి కాపాడవచ్చన్నారు. మత్తు పదార్థాల అలవాటు విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తుందని,వాటికి పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. సామాజిక మాధ్యమాలను అవసరమైన మేరకే వినియోగించాలని, అధిక వినియోగం వల్ల చదువుపై ఏకాగ్రత తగ్గడంతో పాటు మానసిక ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుందని వివరించారు.ప్రస్తుతం సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో అపరిచితుల ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులు,నకిలీ వెబ్‌సైట్లు,ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత బ్యాంకు వివరాలు,ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు ఎవరికీ వెల్లడించవద్దని, అనుమానాస్పద సంఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులకు లేదా సైబర్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని కోరారు.విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో చదువుకుని సమాజానికి ఆదర్శప్రాయమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మంథని ఎస్ఐ, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మియాపూర్ ఫ్లైఓవర్ పనులపై జేసీపీ సమీక్ష

- ట్రాఫిక్ డైవర్షన్‌కు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశం



**మియాపూర్ ఫ్లైఓవర్ పనులపై అధికారులతో చర్చిస్తున్న ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**సైబరాబాద్ విశాల భారతి:** మియాపూర్ ఫ్లైఓవర్, మైహోమ్ మంగళ రైల్వే అండర్ బ్రిడ్జ్ (ఆర్‌యూబీ) నిర్మాణ పనులను సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ సన్‌ప్రీత్ సింగ్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతితో పాటు ట్రాఫిక్‌పై పడే ప్రభావాన్ని సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. జాతీయ రహదారి 65పై మియాపూర్ నుంచి ఆల్విన్ వరకు సర్వీస్ రోడ్డు అభివృద్ధి నేపథ్యంలో ప్రతిపాదించిన ట్రాఫిక్ డైవర్షన్ ప్రణాళికను పరిశీలించిన ఆయన, అమలుకు ముందు ట్రయల్ రన్ నిర్వహించి లోపాలను సరిదిద్దాలని ఆదేశించారు. వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా బ్యారికేడ్లు, హెచ్చరిక బోర్డులు, దిశా సూచికలు ఏర్పాటు చేసి ముందస్తు అవగాహన కల్పించాలని సూచించారు.నిర్మాణ పనుల సమయంలో ట్రాఫిక్ పోలీసులు, నిర్మాణ సంస్థలు, సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రజలకు అసౌకర్యం తగ్గేలా చర్యలు తీసుకోవాలని జేసీపీ స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో డీసీపీలు శేషాద్రిని రెడ్డి, ఎస్. రవికుమార్, అదనపు డీసీపీ టి. హనుమత్‌రావు, ఏసీపీ ఆదిమూర్తి, మాధాపూర్, గచ్చిబౌలి ట్రాఫిక్ అధికారులు, సీఎంసీ ఇంజినీర్లు పాల్గొన్నారు.

## హాకీ విజేతలకు ఘన సన్మానం



**జట్టు సభ్యులనుసన్మానిస్తున్న కొండ విజయకుమార్**

**సైబరాబాద్ విశాల భారతి:** రాష్ట్రస్థాయి ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ పురుషుల హాకీ చాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచిన నల్గొండ జట్టును తెలంగాణ హాకీ రాష్ట్ర అధ్యక్షుడు కొండ విజయ్‌కుమార్ శనివారం చందానగర్‌లో సన్మానించారు. క్రీడాకారులకు శాలువాలు కప్పి ట్రాలీ బ్యాగులు అందజేశారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలని సూచించారు. ఇంటర్మీడియట్‌లో 989 మార్కులు సాధించిన క్రీడాకారుడు కుంచెం రాకేశ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో హాకీ సంఘం ప్రతినిధులు, కోచ్‌లు పాల్గొన్నారు.

## యూరియా బుకింగ్ యాప్ ద్వారా ఎరువులను ముందస్తుగా బుక్ చేసుకోవాలి

**సంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్**




**సంగారెడ్డి, విశాల భారతి:** రైతులకు యూరియా ఎరువుల సరఫరాను మరింత పారదర్శకంగా, సులభంగా అందించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన "యూరియా బుకింగ్ యాప్"ద్వారా రైతులు ముందస్తుగా యూరియాను బుక్ చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ సూచించారు. జిల్లాలో ప్రస్తుతం 96,150 యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. జిల్లాలో అన్ని ఎరువుల విక్రయ కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన మేరకు యూరియా సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన యూరియా బుకింగ్ యాప్ ద్వారా రైతులు తమకు సమీపంలోని ఎరువుల దుకాణంలో యూరియాను ముందస్తుగా బుక్ చేసుకునే అవకాశం ఉందన్నారు. యాప్‌లో నమోదు చేసుకున్న రైతులు బుక్ చేసిన 15 రోజులలోపు సంబంధిత విక్రయ కేంద్రానికి వెళ్లి యూరియాను పొందవచ్చని తెలిపారు. జిల్లాలో అత్యధికంగా పటాన్‌చెరు మండలంలో 13,093 బస్తాలు, నారాయణఖేడ్ మండలంలో 13,068 బస్తాలు, రాయకోడ్ మండలంలో 11,028 బస్తాలు, గుమ్మడిదల మండలంలో 6,394 బస్తాలు, మునిపల్లి మండలంలో 5,383 బస్తాలు, జహీరాబాద్ మండలంలో 4,053 బస్తాలు, కొండాపూర్ మండలంలో 3,758 బస్తాలు, కోహీర్ మండలంలో 3,648 బస్తాలు, జోగిపేట మండలంలో 3,544 బస్తాలు, సదాశివపేట మండలంలో 3,271 బస్తాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మిగతా మండలాల్లో కలిపి 28,909 బస్తాలు నిల్వ ఉన్నాయని, మొత్తం జిల్లాలో 96,150 బస్తాలు అందుబాటులో ఉన్నట్లు వివరించారు. అదేవిధంగా, మార్క్‌ఫెడ్ గోదాముల్లో మరో 70,934 యూరియా బస్తాలు సిద్ధంగా ఉన్నాయని, అవసరాన్ని బట్టి వెంటనే విక్రయ కేంద్రాలకు తరలించి రైతులకు అందజేస్తామని తెలిపారు. రైతులు యూరియా కొనుగోలు సమయంలో కొన్ని జాగ్రత్తలు పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి సూచించారు. ఎరువులతో పాటు ఇతర ఉత్పత్తులను తప్పనిసరిగా కొనుగోలు చేయాలని ఎవరైనా ఒత్తిడి చేస్తే అంగీకరించవద్దని, కొనుగోలు చేసిన ప్రతి బస్తాకు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, నిర్ణీత ధర కంటే అధిక ధర వసూలు చేసినా లేదా ఇతర సమస్యలు ఎదురైనా వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.



**నిర్మాణ పనులకు సిద్ధమైన స్థలం,మట్టి కుప్పలు, నిర్మాణ సామగ్రి కనిపిస్తున్న దృశ్యం**

## సామాజిక స్థలంలో అక్రమ నిర్మాణాలు

- దీప్తిశ్రీనగర్‌లో కాలనీవాసుల ఆగ్రహం.. విజిలెన్స్ విచారణకు డిమాండ్
- న్యాయపోరాటానికి సిద్ధమంటున్న అసోసియేషన్



**శేరిలింగంపల్లివిశాల భారతి :** సామాజిక అవసరాల కోసం కేటాయించిన కోట్ల రూపాయల విలువైన భూమిని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతూ, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణ అనుమతులు మంజూరు చేయడంపై దీప్తిశ్రీనగర్ కాలనీలో తీవ్ర ఉద్రిక్తత, వివాదం నెలకొంది. టౌన్‌ప్లానింగ్ ఉన్నతాధికారులు నిబంధనలను తుంగలో తొక్కి, ప్రైవేటు శక్తులకు కొమ్ముకాస్తున్నారని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**లేఔట్ నిబంధనల ఉల్లంఘన...**

హుడా గతంలో ఆమోదించిన అధికారిక లేఔట్ ప్రకారం..దీప్తిశ్రీనగర్ పరిధిలోని సర్వే నంబర్లు 119, 120, 125, 128, 137, 138/2, 139, 140, 150లలో ఉన్న 5,270 గజాల భారీ భూభాగాన్ని పాఠశాల, పార్కు మరియు ఇతర సామాజిక అవసరాల కోసం ప్రత్యేకంగా కేటాయించారు. రెవెన్యూ రికార్డుల్లోనూ ఈ స్థలం స్పష్టంగా సామాజిక అవసరాల స్థలంగానే నమోదై ఉంది.అయితే, కాలనీవాసుల కళ్లుగప్పి ఈ విలువైన భూమి వివిధ దశల్లో అక్రమంగా ప్రైవేటు సంస్థల చేతులు మారింది. అంతటితో ఆగకుండా, సదరు స్థలంలో వాణిజ్య లేదా నివాస నిర్మాణాలకు జీహెచ్‌ఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగం చకచకా అనుమతులు జారీ చేయడం గమనార్హం. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కమ్యూనిటీ స్థలాలను వేరే అవసరాలకు బదిలీ చేయడానికి వీల్లేకపోయినా, అధికారులు ఏ ప్రాతిపదికన పర్మిషన్లు ఇచ్చారని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు.

**అధికారుల నిర్లక్ష్యంపై నిరసనలు**

ఈ అక్రమ అనుమతులపై దీప్తిశ్రీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీవాసులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. స్థల పరిరక్షణ కోసం అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఉన్నతాధికారుల విచారణే శరణ్యం..**

"కోట్ల రూపాయల విలువైన ప్రజా ఆస్తిని కాపాడాల్సిన బాధ్యతను విస్మరించి, ప్రైవేటు బిల్డర్లకు అధికారులు ఎలా సహకరిస్తారు? ఈ వ్యవహారంపై తక్షణమే విజిలెన్స్ విచారణ జరిపించాలి. అవినీతికి పాల్పడిన అధికారులపై,నిబంధనలు ఉల్లంఘించిన సంస్థలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. అధికారులు స్పందించకుంటే న్యాయస్థానాన్ని ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తాం."

**వై. సీతారామయ్య, ప్రెసిడెంట్, దీప్తిశ్రీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్.**

**ఆందోళనల బాటలో కాలనీవాసులు**

భవిష్యత్తు తరాల కోసం, పిల్లల ఆటస్థలాలు, పాఠశాలల కోసం కేటాయించిన భూమిని కాపాడుకునేందుకు కాలనీ మహిళలు, సీనియర్ సిటిజన్లు పెద్ద ఎత్తున తరలివచ్చి నిరసనల్లో పాల్గొంటున్నారు. ఈ వివాదంపై మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి, తక్షణమే సదరు నిర్మాణ అనుమతులను రద్దు చేయాలని, లేనిపక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని కాలనీవాసులు హెచ్చరిస్తున్నారు.

## ప్రపంచ స్థాయి సాంకేతిక విద్యను అందించాలనే లక్ష్యం



**సంగారెడ్డి , విశాల భారతి**: సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలం సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన నూతన బస్సులను రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన స్మార్ట్ కంప్యూటర్ ల్యాబ్‌ను కూడా మంత్రి ప్రారంభించి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యతో పాటు సురక్షితమైన రవాణా సౌకర్యాలు, ఆధునిక మౌలిక వసతులు కల్పించడంపై ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత నిస్తుందని అన్నారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కళాశాలలకు రాకపోకలు సాగించేలా ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. జేఎన్‌టీయూ పరిధిలోని ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నూతనంగా రెండు బస్సులను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు మంత్రి తెలిపారు. దీంతో విద్యార్థుల రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారడంతో విద్యార్థుల సమయం వృధా కాకుండా, సమయపాలన మెరుగవుతుందన్నారు.విద్యార్థులకు ఈ బస్సులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. అలాగే, డిజిటల్ విద్యకు ప్రాధాన్యం ఇస్తూ ఏర్పాటు చేసిన స్మార్ట్ కంప్యూటర్ ల్యాబ్ ద్వారా విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకునే అవకాశం లభిస్తుందని, ఉద్యోగ అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఇది దోహదపడుతుందని మంత్రి తెలిపారు. ప్రపంచ స్థాయి సాంకేతిక విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం విద్యాసంస్థల్లో అవసరమైన అన్ని సదుపాయాలను దశలవారీగా కల్పిస్తోందన్నారు. విద్యార్థులు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జేఎన్‌టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ డా. కిషన్ కుమార్ రెడ్డి, అదనపు కలెక్టర్ పాండు , కళాశాల ప్రిన్సిపల్విశ్వనాథరాజు,అందోల్ ఆర్డీఓ రమేష్ బాబు , ప్రజాప్రతినిధులు, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు, తాఫితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో నృత్య వైభవం

- భరతనాట్యం, కూచిపూడి ప్రదర్శనలకు విశేష ఆదరణ



**మాదాపూర్ విశాల భారతి:** శిల్పారామంలో ప్రతి వారాంతం నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు శనివారం కళాభిమానులను విశేషంగా అలరించాయి. సంప్రదాయ భారతీయ నృత్యకళల వైభవాన్ని ప్రతిబింబించే భరతనాట్యం, కూచిపూడి ప్రదర్శనలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. కళాకారుల అభినయం, లయ, భావవ్యక్తీకరణకు ప్రేక్షకులు చప్పట్లతో అభినందనలు తెలిపారు. బెంగళూరుకు చెందిన ప్రముఖ నర్తకి సంజన గోగేట్ భరతనాట్య ప్రదర్శనలో తోడి సొరకట్టు, భజరే మానస, తుమక చలత భజన, తిల్లానతో పాటు అన్నమాచార్య కృతులను అద్భుతంగా ఆవిష్కరించారు. ఆమె హావభావాలు, నాట్య విన్యాసాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.అనంతరం శ్రీనివాస్ శిష్యబృందం కూచిపూడి నృత్య ప్రదర్శనతో సభను రసరమ్యంగా మార్చింది. తాండవ నృత్యకారి, మండూక శబ్దం, అదిచూడరే, జతిస్వరం, జానపద నృత్యం, భామాకలాపం, హనుమాన్ చాలీసా, అయిగిరి నందిని, దశావతారం, నమో నారాయణ, మంగళం వంటి అంశాలను కళాత్మకంగా ప్రదర్శించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తేజశ్రీ, శిరీష, ప్రణీత, గీతామృత, కుముద, సమన్విత, ఐశ్వర్య, శాన్వి తదితర విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటారు. వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలకు నగరంలోని కళాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై శిల్పారామం మరోసారి కళా వైభవానికి వేదికగా నిలిచింది.

## ఓటరు గణనలో వేగం పెంచాలి

- ఎన్నికల నమోదు అధికారి నారాయణ్ అమిత్



**ఎన్నికల నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న నారాయణ్ అమిత్**

**శేరిలింగంపల్లి విశాల భారతి ;** శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో జరుగుతున్న ఎస్ఐఆర్-2026 ఓటరు గణన పనులను ఎన్నికల నమోదు అధికారి నారాయణ్ అమిత్ (ఐఏఎస్) శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. జేపీ నగర్, దీప్తిశ్రీ నగర్, మాదాపూర్‌లోని మై హోమ్ అబ్రా, ఫార్చ్యూన్ టవర్స్ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో జరుగుతున్న గణనను తనిఖీ చేశారు. ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ఓటర్ల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, నిర్ణీత గడువులోగా వంద శాతం గణన పూర్తి చేయాలని నోడల్ అధికారులు, బీఎల్ఓ సూపర్‌వైజర్లు, బీఎల్ఓలకు ఆదేశించారు. ప్రస్తుతం కొనసాగుతున్న వేగాన్ని నిలబెట్టుకుంటూ పరస్పర సమన్వయంతో పని చేయాలని సూచించారు.

## హైదర్‌నగర్‌లో ఎస్ఐఆర్ డ్రైవ్‌ను పరిశీలించిన నార్నె శ్రీనివాసరావు

- అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలని బీఎల్ఓలకు సూచన



**ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలిస్తున్న నార్నె శ్రీనివాసరావు**

**హైదర్‌నగర్ విశాల భారతి;** హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస కాలనీ, హెచ్ఎంటి శాతవాహన కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ ఓటరు ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీ ప్రక్రియను డివిజన్ మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు శనివారం పరిశీలించారు.తెలంగాణ రాష్ట్ర పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సూచనల మేరకు ఆయన ప్రత్యేక డ్రైవ్‌ను సందర్శించి బూత్ లెవల్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. అర్హులైన ప్రతి ఓటరు ఓటు హక్కు కోల్పోకుండా చూసే బాధ్యత బీఎల్ఓలపై ఉందని గుర్తు చేశారు. సమన్వయంతో పనిచేసి అందరికీ సవరణ ఓటరు గుర్తింపు కార్డులు అందేలా చూడాలని, అదే రోజు అప్లికేషన్లను డిజిటలైజ్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాదాపూర్ టాటా షోరూమ్‌లో భారీ అగ్నిప్రమాదం

- కోట్ల రూపాయల ఆస్తి దగ్ధం.. ప్రాణనష్టం లేక ఊరట

**సైబరాబాద్ విశాల భారతి :** మాదాపూర్‌లోని ప్రముఖ టాటా మోటార్స్ షోరూమ్‌లో శనివారం ఉదయం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో షోరూమ్‌లోని పలు కొత్త కార్లు, ఫర్నిచర్‌తో పాటు విలువైన ఎలక్ట్రానిక్ పరికరాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ప్రమాదంలో కోట్ల రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. అయితే ప్రమాద సమయంలో షోరూమ్‌లో సిబ్బంది ఎవరూ లేకపోవడంతో పెను ప్రాణనష్టం తప్పింది.మాదాపూర్ మెయిన్ రోడ్డులో ఉన్న ఈ షోరూమ్‌లో ఉదయం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు భారీగా ఎగిసిపడ్డాయి. దట్టమైన పొగలు ఆకాశానికి అంటడంతో చుట్టుపక్కల వాణిజ్య సముదాయాల్లోని వారు, స్థానికులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది బహుళ ఫైర్ ఇంజన్లతో ఘటనా స్థలానికి చేరుకున్నారు. దాదాపు గంటపాటు అధికారులు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు.

**షార్ట్ సర్క్యూట్ అనుమానం..**

ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు, అగ్నిమాపక అధికారులు దర్యాప్తు చేపట్టారు. ప్రాథమికంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. అయితే ఖచ్చితమైన కారణాలు తెలియాలంటే పూర్తి స్థాయిలో విచారణ జరగాల్సి ఉందని తెలిపారు. ఘటనా స్థలాన్ని సైబరాబాద్ పోలీసులు, ఫైర్ అధికారులు సంయుక్తంగా పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి నష్టం వివరాలను సేకరిస్తున్నారు.మంటలను వేగంగా అదుపులోకి తీసుకురావడం వల్ల ప్రక్కనే ఉన్న ఇతర దుకాణాలకు నష్టం తప్పిందని అగ్నిమాపక అధికారులు వెల్లడించారు. ఆస్తి నష్టంపై పూర్తి నివేదిక సిద్ధం చేస్తున్నామని, బీమా సంస్థలతో మాట్లాడుతున్నామని షోరూమ్ యాజమాన్యం తెలిపింది.



విశాల భారతి





# నాదీ అదే బాట

'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు' సినిమాతో హీరోయిన్‌గా పరిచమైన తెలుగు అమ్మాయి శివానీ నగరం. మొదటి సినిమాతోనే ప్రేక్షకుల మనసులు దోచుకుంది. రెండో సినిమా 'లిటిల్ హార్ట్స్'తో సూపర్ హిట్ కొట్టేసింది. అందులో ఆమె పోషించిన కాత్యాయని పాత్ర బాగా హైలెట్ అయింది. ముచ్చటగా మూడో చిత్రం 'హే బలవంత్'లోనూ మెరిసి మరో విజయాన్ని అందుకున్న ఈ ముద్దుగుమ్మ కోలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నది. ఈ సందర్భంగా శివానీ పంచుకున్న కార్‌వాన్ కబుర్లు ఇవి నేను పుట్టింది, పెరిగింది అంతా హైదరాబాద్‌లోనే. చిన్నప్పుడే కూచిపూడి నేర్చుకున్నాను. పెద్దాయ్యాక కొన్నిరోజులు కూచిపూడి డ్యాన్స్ టీచర్‌గా పనిచేశాను. సినిమాల్లోకి రాకమందు పాకెట్ మనీ కోసం నా తమ్ముడితో కలిసి హౌస్ ఈవెంట్లు, లైవ్ బ్యాండ్స్, బర్త్‌డే పార్టీలు లాంటి ఈవెంట్లలో పాటలు పాడేదాన్ని. అలా వచ్చిన డబ్బును ఇద్దరం పంచుకునేవాళ్లం. నా మొదటి సినిమాలో పాట పాడాలనుకున్నా కుదరలేదు. నేనే నటించే సినిమాలో ఎప్పటికైనా ఓ గీతాన్ని ఆలపిస్తాను. ఈ మధ్య సోషల్‌మీడియాలో చాలామంది ఒక విషయాన్ని పూర్తిగా వినకుండానే జడ్జ్ చేస్తున్నారు. నా విషయంలోనూ అదే జరిగింది. ఓ ఇంటర్వ్యూలో ఆధ్యాత్మికత గురించి మాట్లాడుతూ.. కేదార్‌నాథ్, రామకోటి రాయడం, షిర్డీ, తిరుమల తిరుపతి శ్రీవారి దర్శనం గురించి చెప్పుకొచ్చాను. శ్రీవారి దర్శనం విషయంలో నా అనుభూతిని పంచుకున్న సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటాను. ఫొటోలు, సినిమా అప్‌డేట్లను షేర్ చేస్తుంటాను. ప్రకృతిని చూస్తే నన్ను నేను మర్చిపోతా. అందుకే తరుచూ రోడ్ ట్రిప్‌లకు వెళ్తుంటా. ఫంక్షన్లు, పండుగలకు చీరకట్టు, లెహంగాల్లో సంప్రదాయంగా తయారవుతాను. 'అంతర్గత' షార్ట్‌ఫిల్మ్‌తో నటిగా అడుగులు వేశాను. ఆ తర్వాత 'మిస్టర్ గర్ల్‌ఫ్రెండ్' వెబ్‌సిరీస్‌లోనూ నటించాను. 'అంబాజీపేట మ్యారేజీ బ్యాండు'లో అవకాశం ఉందని ఇన్‌స్టాగ్రామ్‌లో చూసి ఆడిషన్‌కు వెళ్లాను. స్నేహితురాలి పాత్ర కోసం వెళితే ఏకంగా హీరోయిన్‌నే చేశారు. రెండో సినిమాకే అవార్డు రావడమనేది చాలా సంతోషించే విషయం. 2025 సంవత్సరానికిగాను ప్రదానం చేసిన 'కళావేదిక ఎన్టీయార్' అవార్డులలో ఏకంగా ఆరు పురస్కారాలు 'లిటిల్ హార్ట్స్' చిత్రమే గెలుచుకున్నది.

అందులో నాకు ఉత్తమ నటి అవార్డు దక్కడం నా సినీ కెరీర్‌లో తొలిమెట్టుగా భావిస్తున్నాను. తెలుగు అమ్మాయినే అయినా ఇతర భాషల్లోనూ సినిమాలు చేయాలనే కోరిక ఉంది. అందుకే తమిళంలో ఎంట్రీ ఇస్తున్నాను. శివరాజ్ కుమార్ లాంటి సీనియర్ యాక్టర్‌తో కలిసి నటించే అవకాశం వచ్చినందుకు ఆనందంగా ఉంది. గతంలో శ్రీదివ్య, అంజలి, బిందుమాధవి, ఆనంది లాంటి తెలుగమ్మాయిలు తమిళ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చున్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gangarapu Vijay. RNI No APTEL/2010/32877.